
# సంక్రాంతి పండుగను గొప్పగా జరుపుకోవాలి



**జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు**
**కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**

**సూర్యాపేట, జనవరి 14, ప్రభాతవార్త:** పండుగలు ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని జిల్లాలోని ప్రజలందరూ సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో కలిసి గొప్పగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 15, జనవరి 2023 | 16 పేజీలు


# సంక్రాంతి సందడి

## నేడు మకర సంక్రాంతి
## ఘనంగా భోగి వేడుకలు
## ముంగిళ్లలో రంగవల్లుల కళకళలు

**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** ముత్యాల ముగ్గులు, రత్నాల గొబ్బెమ్మలు పతంగుల హంగామా, గంగిరెద్దుల కోలాహలం, హరిదాసు కీర్తనలతో సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మూడు రోజుల సంక్రాంతి పర్వదినంలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణాలతో పాటు పల్లెల్లోని ఆయా ఆలయాల్లో వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సూర్యుడు భూమధ్య రేఖకు దిగువన ఉన్న దక్షిణాయనం ముగించుకొని మకర రాశిలోకి ప్రవేశిస్తూ ఉత్తరాయణం ప్రారంభించే పుణ్యకాలంలో మకర సంక్రాంతిని జరుపుకోవడం సాంప్రదాయం.





వివరాలు 2లో..




2లో...

**నల్లగొండ కల్చరల్, 14జనవరి, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలో రామగిరి శ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా వేదమంత్రోచ్ఛరణల అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్స వంలో స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూమి భూపాల్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. స్థానిక కౌన్సిలర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్

16లో...






# ఆయుష్మాన్ భారత్ అమలుకు చర్యలు




**ఈ కెవైసి చేయిస్తున్న ఆరోగ్య మిత్రలు**
**తెల్లరేషన్ కార్డు కలిగిన వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు**

2లో..

నడిగూడెం, జనవరి 14 ప్రభాతవార్త: పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. దేశంలో దారిద్ర్యరేఖకు దిగువన 40 శాతం మేరకు ప్రజలు ఉన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి అమలు చేస్తుంది. ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా లక్షలాది పేద కుటుంబాలు లబ్ది పొందనున్నాయి.




# సంక్రాంతి సందడి

మొదటి పేజీ తరువాయి...

ప్రతి ఇంటా ఉదయాన్నే రేగుపళ్లు, నువ్వులు కలిపిన నీళ్లతో అభ్యంగన స్నానం చేసి ఇష్ట దేవతలను పూజించడం ఆనవాయితీగా లోగిళ్లల్లో శోభాయామానంగా రంగవల్లులు తీర్చిదిద్ది పౌష్యలక్ష్మిని అపూర్వంగా స్వాగతించారు. శాస్త్రీయంగా ఆవుపేడతో కలిపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసి వాటిలో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచారు. గొబ్బెమ్మల చుట్టూ పూలు, రేగిపళ్లు, నవధాన్యాలను పసుసు, కుంకుమలు వేసి పూజించారు. కొత్త ధాన్యాలతో చేసిన పిండివంటలను ఆరగించడం ఈపండుగ ప్రత్యేకత. **బోగి పండుగ విశిష్టత :** బోగి పండుగ సందర్భంగా సాయంత్రం చిన్న పిల్లలందరికీ బోగిపళ్లు పోయడం సాంప్రదాయం.ఆయా ప్రాంతాల్లో చాటాచోట్ల ఇలాంటి దృశ్యాలు కనిపించాయి.సూర్యుడికి ఇష్టమైన రేగుపళ్లను వైద్యపరంగా రేగుపండ్లకు ప్రత్యేక స్థానం ఉంది.నేత్ర,జీర్ణ సంబంధమైన సమస్యలు నివారిస్తాయి.అందుకే బోగినాడు పదేళ్లలోపు పిల్లల తలపై రేగిపళ్లు చిల్లర నాణేలు పాలకాయలు పోస్తారు.ఇలా చేస్తే వారు దీర్ఘాయుష్మంతుడవుతారని నమ్మకం.సంక్రాంతి పర్వదిన వేళ ముంగిట్లో రథ ముగ్గు,రంగవల్లులను తీర్చిదిద్దారు.రథం ముగ్గు ద్వారా సూర్య భగవానున్ని స్వాగతిస్తున్నట్లు మన పూర్వికుల విశ్వాసం.కొత్తవరి అన్నం పొంగలి చేసి ఆరగించడం ఈపర్వం విశిష్టత.కొత్త అల్లుళ్లు సంక్రాంతి పర్వదినం ముత్తయిదువలు సంక్రాంతి నోములు నోముకుంటారు.మరుసటి రోజు ఇరుగు పొరుగు వారికి నమ్మకం నోములు వాయినంగా ఇచ్చిపుచ్చుకుంటారు. పట్టణాల్లో రంగులు సంక్రాంతి నోముల సందడి గరిక,ఆవుపేడ, నవధాన్యాలు, బంతిపూలు సైతం విక్రయిస్తారు.పల్లె,పట్టణవాసులతో సంక్రాంతి భోభను సంతరించుకుంటుంది.వైభవంగా భోగి పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు.అలాగే ముగ్గులు మన సంస్కృతి సాంప్రదాయాలను అతీతంగా మకర సంక్రాంతి మనకు ముగ్గుల పండుగ ఇంటి ముందు ముగ్గులు వేసే ఆచారం పూర్వకాలం నుంచే ఉంది.ఉదయాన్నే నిద్రలేచి ముంగిట్లో ముగ్గులు వేయడం తెలుగు రాష్ట్రాల్లో భారతీయ హిందువులందరికీ దినచర్య.ముగ్గులు అష్టలక్ష్ములకు స్వాగతం పలకడానికి ముంగిట్లో అలంకరించిన ముగ్గులే మన సాంప్రదాయం.

# ఆయుష్మాన్ భారత్ అమలుకు చర్యలు

మొదటి పేజీ తరువాయి...

ఎంతో మంది పేదలు వివిధ రకాల జబ్బులతో భాదపడుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు పొందే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు లబ్ది చేకూర్చేందుకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని 2018లో ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పథకం ప్రపంచంలోనే అతి పెద్దదిగా చెప్పవచ్చు. దీనిని ఆరోగ్య భీమా పథకమని పేర్కొంటారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మొదటి ఆరోగ్య కేంద్రాన్ని 2018, ఏప్రిల్ 14న చత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్‌లో ప్రారంభించారు. జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకంలో భాగంగా ఈ పథకాన్ని ప్రకటించి అమలు చేస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ కింద ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల వరకు భీమా కల్పిస్తారు. దీంతో లక్షలాది కుటుంబాలకు ఆరోగ్య భీమా సౌకర్యం కలగనుంది. సమగ్ర ఆరోగ్య సంరక్షణ కింద గ్రామాల్లో కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిని సమర్ధవంతంగా అమలు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. అనారోగ్య కారణంగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం కుటుంబానికి రూ. 5 లక్షలు భీమా సౌకర్యం కలుగుతుంది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో నగదు రహిత చికిత్సలు చేయించుకోవడానికి అందజేస్తుంది. ఆరోగ్యశ్రీ తరహాలో ఆయుష్మాన్ భారత్ పథకానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి దేశంలో ఎక్కడైనా రూ. 5 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు పొందే అవకాశం కల్పించింది. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టి నాలుగేళ్లు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. ప్రస్తుతం అమలు చేస్తున్న నేపథ్యంలో ఆరోగ్యమిత్రలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వివరాలను సేకరిస్తున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తున్నారు. అంతే కాకుండా ఈ కెవైసి చేయిస్తే పథకం కింద రూ. 5 లక్షల వరకు వైద్య చికిత్సలకు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఆరోగ్య మిత్రలు రోజుకు 40 ను ండి 50 ఇళ్లకు తిరుగుతూ ఈ కెవైసి చేయిస్తున్నారు. గత 20 రోజులుగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ అమలుతో ఆరోగ్యశ్రీని పిఎంజెఎవైలో విలీనం చేశారు. ఆరోగ్యశ్రీ పథకం కింద గతంలో రూ. 2 లక్షల వరకు వైద్య ఖర్చుల నిమిత్తం చెల్లించే వారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని




ప్రవేశపెట్టడంతో కేంద్ర ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు చెల్లించే అవకాశం కల్పించింది. ఫుడ్ సెక్యూరిటీ కార్డు, సెల్ నెంబర్, పేరు తదితర వివరాలను ఆరోగ్య మిత్రలకు తెలియపర్చి ఈ కెవైసి చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. బిజెపి నాయకులు ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టడంతో బిజెపి నాయకులు కూడా గ్రామాల్లో పేదల ప్రజలకు తెలియపరుస్తూ చైతన్యపరుస్తున్నారు. ఈ కెవైసి ఎలా చేయించుకోవాలో, ఎంత వరకు భీమా వర్తిస్తుందో వివరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయానికై ఆయుష్మాన్ భారత్ నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ మిషన్ ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో చేరు సమయంలో లబ్దిదారుడు చేసిన ఖర్చులన్నీ కవర్ చేస్తారు. ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు గాను పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామాల్లో కమ్యూనిటీ సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేసి వాటిల్లో ఈ కెవైసి చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం పేర్కొ ంది. ఆయుష్మాన్ భారత్ కార్డులను కూడా తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి అందజేస్తున్నారు. బలహీనవర్గాల ప్రజలు అధికంగా ఉండడంతో వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 లక్షలు హెల్త్ ఇన్స్యూరెన్స్ కింద చెల్లించేందుకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాష్ట్రంలో సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే ఒక వైపు ఆరోగ్యమిత్రలు, మరోవైపు కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు ఈ కెవైసి చేస్తున్నారు.

## వైభవోపేతంగా గోదాదేవి కళ్యాణం

మొదటి పేజీ తరువాయి...





## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భోగి వేడుకలు

**నల్లగొండఅర్బన్,14 జనవరి,ప్రభాతవార్త:** భోగి సందర్భంగా శనివారం నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో భోగి వేడుకలను కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులతో కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా నల్లగొండ ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మనిషిలో కోపం, ద్వేషం, స్వార్థం, సంకుచితత్వం నశించాలని, ప్రేమ, కరుణ, ఆత్మీయత, త్యాగం, సహనం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకలలో గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, కనగల్ ఎంపిపి కరీంపాషా, సింగిల్ విండో చైర్మన్‌లు వంగాల సహదేవరెడ్డి,దోటి శ్రీనివాస్, పట్టణ పార్టీ కార్యదర్శి భువనగిరి దేవేందర్,అధికార ప్రతినిధి సంధినేని జనార్ధన్‌రావు, గుండ్రెడ్డి యుగంధర్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు దుబ్బరూప, ఏఎస్ చక్రవర్తి, పాలకూరి యాదయ్య, వీరాచారి,వీరమల్ల బాస్కర్ పాల్గొన్నారు.



## సాధారణ ప్రసవాలతోనే ఆరోగ్యం

**గార్ల, జనవరి14 ప్రభాతవార్త:**

గర్భిణీస్త్రీలు సాధారణ ప్రసవాలతోనే భవిష్యత్‌లో బిడ్డ తల్లి ఆరోగ్యంగా ఉంటారని సిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ టి.రాజేష్ సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పుల్లూరు గ్రామానికి చెందిన అంబటి హారిక అనే గర్భిణీకి వైద్యులు సాధారణ డెలవరి నిర్వహించి పండంటి బిడ్డను ప్రసవించింది. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతు పుల్లూరు సెంటర్‌లో వైద్యచికిత్సలు పొందుతుండగా ఆసుపత్రిలో సాధరణడెలవరి నిర్వహించడం జరిగిందని పాప, తల్లి సురక్షితంగా ఆరోగ్యంగా ఉన్నారని సూచించారు. కార్పోరేట్ ఆసుపత్రులలో వేలరూపాయలు ఖర్చుచేయక ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకు ప్రాదాన్యతను ఇవ్వాలని కోరారు. సాధారణ ప్రసవాలతోనే ఆరోగ్యంగా ఉంటారని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది, తదితరులున్నారు.



## గ్రామీణ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి14 ప్రభాతవార్త :**

ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తెలిపారు. శనివారం మండలంలోని చాగల్లు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కడియం ఫౌండేషన్ సహకారంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 15వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలనే తలంపుతో సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని క్రీడాకారులను క్రీడల ద్వారా ప్రోత్సమిస్తున్నారని తెలిపారు. సీఎంను ఆదర్శగా తీసుకుని కడియం ఫౌండేషన్ సహకారంతో ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే కబడ్డీ క్రీడాపోటీలకు ఫౌండేషన్ ద్వారా సహకారం అందించడం జరిగిందన్నారు. గ్రామీణ క్రీడాకారులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం ఈ క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కబడ్డీ క్రీడలు నిర్వహించడానికి స్వాగత్ యూత్‌సభ్యులు, జిల్లా అసోసియేషన్ సభ్యులు, స్వాగత యూత్ సభ్యులు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ఇదే విధంగా కబడ్డీ క్రీడలను ముందుకు తీసుకపోవాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి లక్షరూపాయల నగదుతోపాటు షీల్డ్‌ను తిమ్మంపేట, రెండవ బహుమతి 50వేల నగదుతోపాటు షీల్డ్‌ను జ్యోతిక్లబ్ కైవసం చేసుకున్నారు. మూడవ బహుమతి 30వేలు సంకల్ప్‌క్లబ్, నాల్గవ బహుమతి రూ.20వేలు నవశక్తిక్లబ్, ఐదవ బహుమతి 15వేలు జెఎన్ఎస్‌హన్మకొండ, ఆరవ బహుమతి 10వేలు నాగారం, ఏడవ బహుమతి ధర్మసాగర్ జట్టు బహుమతులు గెల్చుకున్నారు. బెస్ట్ రైడర్‌గా సాయినాథ్, బెస్ట్ డిఫెండర్‌గా రమేష్‌బహుమతులు గెల్చుకున్నారు. కార్యక్రమంలో ఎడవెల్లి కృష్ణారెడ్డి, బెలిదె వెంకన్న, మారజోడు రాంబాబు, ఎడ్ల వెంకటస్వామి, రజాక్‌యాదవ్, తీగల కరుణాకర్‌రావు, అన్నం బ్రహ్మారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, పోగుల సారంగపాణి,తోటకూరి గట్టయ్య, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బూర్ల శంకర్, దోమల ప్రభాకర్, కోతిరాములు, ఎలమకంటి నాగరాజు, హాఫీజ్, జీడిప్రసాద్, చింతకింది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలి

కోదాడ రూరల్, జనవరి 14 ప్రభాతవార్త

ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఎమ్మెల్యే ఆదేశానుసారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవు తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే బిజెపి సదరు సంక్షేమ పథకాలను అనుసరిస్తుందన్నారు. దేశ ప్రజలంతా సీఎం కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా రూపాంతరం చెంది దేశ రాజకీయాల్లో విప్లవాత్మతక మార్పులు తీసుకురాబోతుందని అందులో భాగంగానే ఈ నెల 18న ఖమ్మంలో సీఎం కెసిఆర్ నాయకత్వంలో నిర్వహించే బహిరంగ సభ ద్వారా యావత్ దేశానికి భరోసా కల్పించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు సమన్వయంతో కృషి చేసి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, శెట్టి సురేష నాయుడు, గంటా శ్రీనివాసరావు, శంకరశెట్టి కోటేశ్వరరావు, గుడిపూడి శ్రీకాంత్, ముత్తవరపు రమేష్, ఉద్దండు, అన్నం వెంకట్‌రెడ్డి, కలకొండ బాలకృష్ణ, పత్తిపాక శ్రీనివాసరావు, కందరబోయిన వేలాద్రి, జమ్మలమూడి నారా యణ, పొట్టా కిరణ్, కామిశెట్టి నర్సింహరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తెర ఆధ్వర్యంలో జంధ్యాల జయంతి వేడుకలు

కోదాడ టౌన్, జనవరి 14 ప్రభాతవార్త

విలువలతో కూడిన సినిమాలు తీసి తన హాస్యంతో సమాజానికి మంచి సందేశాన్ని  ఇచ్చిన మహనీయుడు జంధ్యాల అని తెర సాంస్కృతిక కళా మండలి గౌరవ సలహాదారులు పార సీతయ్య,. కళా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం స్థానికంగా సినీ దర్శకులు, హాస్యబ్రహ్మ జంధ్యాల జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భరంగా వారు మాట్లాడుతూ తన సినిమాల ద్వారా అందరికీ హాస్యాన్ని పంచి సమాజానికి గొప్ప సందేశం ఇచ్చే వారని, సినిమాల ద్వారా సాంస్కృతి సంప్రదాయాలకు ప్రాణం పోసి ఎంతో మంది నటీనటులను వెండితెరకు పరిచయం చేసిన ఘనత వారిదన్నారు. 300లకు పైగా సినిమాలలో తనదైన శైలిలో డైలాగులు రాసి హాస్యాన్ని పండిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు. ఎంతో మందిని తన హాస్యంతో నవ్వించిన జంధ్యాల హాస్యం బతికున్నంత కాలంగా వరకు ప్రేక్షకుల గుండెల్లో వారు చిరస్థాయిగా



బతికే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళా మండలి సభ్యులు మీరా, పీర్‌సాహెబ్, కోలా శ్రీనివాస్, బూర సైదారావు, చలిగంటి రామారావు, కొవ్వూరు వెంకట్రావ్‌నాయుడు, చింతలపాటి శేఖర్, యాకూబ్, సైదులు, ఎస్ఎస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

అనంతగిరి, జనవరి 14 ప్రభాతవార్త



ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలం నుండి 5 వేల మందిని సభకు తరలించి మహా సభను విజయవంతం చేయాలని కోరారు. రాబోయే కాలంలో మల్లన్నకు ఎదురులేదని నిరూపించుకోవాల్సిన భాద్యత అందరి మీద ఉందన్నారు. మండలం నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాగి యాకోబు, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, బాణోతు శరణ్‌నాయక్, బుర్ర పుల్లారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావు, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, గునుకుల స్వరూప వెంకట్‌రెడ్డి, గుగు లోతు శ్రీనివాస్, లక్ష్మాల వెంకటప్పయ్య, నెల్లూరి సంతోష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కంప్యూటర్‌పై అవగాహన

నడిగూడెం, జనవరి 14 ప్రభాతవార్త




ప్రధాన మంత్రి దిశ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెన్న కేశవాపురం గ్రామంలో విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం 14 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలలోపు వారికి కంప్యూటర్‌పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు తెలిపారు. కంప్యూటర్ బేసిక్స్ నేర్పించడంతో పాటు పరీక్ష ఎలా రాయాలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అవగాహన పెంచుకుంటే ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అవగాహన చేసుకోవచ్చన్నారు. వేణుగోపాలపురం, వెంకట్రాంపురం, కేశవాపురం గ్రామాలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మౌనిక, గౌతమి, మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణం

అనంతగిరి, జనవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అనంతగిరి, మండల పరిధిలోని వాయిలసింగారం, గోండ్రియాల, శాంతినగర్, ఖానాపురం తదితర గ్రామాల్లో గోదాదేవి కళ్యాణం శనివారం అత్యంత వైభవోపేతం భకి శ్రద్దలతో చేపట్టారు. ధనుర్మాసంలో భాగంగా నిర్వహించిన కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కన్నుల విందుగా తిలకించారు. ధనుర్మాసం చివరి రోజు కావడంతో గోదాదేవి రంఘనాయక స్వాముల కళ్యాణాన్ని లోక కళ్యాణార్థం నిర్వహించినట్లు పురోహితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాములూరి పార్వతి సత్య నారాయణ, పగిడి లక్ష్మీనాగయ్య, వంగవీటి హారిక ఉమామహేశ్వరరావు, చుండూరు రాణి, మురళి, కొల్లు బేబీ సీతారామయ్య, చుండూరు రజిని, రాధిక, పగిడి రాణి, స్వరూ. శైలజ తదితరులు



## ఖమ్మం సభను విజయవంతం చేయాలి

నడిగూడెం, జనవరి 14 ప్రభాతవార్త



స్థానికంగా శనివారం బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించే బిఆర్ఎస్ సభను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని సభను ఏర్పాటు చేసినందున పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి

మునగాల, జనవరి 14 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో భోగి పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి పండుగను పురస్కరించుకుని మహిళలు ఇళ్ల ముందు రంగవల్లులు వేసి ఆకర్షణీయంగా రంగులద్దారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో వచ్చినటువంటి ఆడపడుచులతో గ్రామాలు ఒక్కసారిగా కళకళలాడాయి. మూడు రోజుల పాటు జరుపుకునే పండుగ భోగితో ప్రారంభమై ంది. ఇళ్ల ముందు ఆడపడుచులు రంగవల్లులు ప్రదర్శించిన తీరు పలువురు చూపరులను ఆకట్టుకుంది. తొలుత గ్రామాల్లో భోగి మంటలు వేశారు. అనంతరం చిన్న పిల్లలకు భోగి పండ్లు పోశారు. ఇళ్లల్లో పూజా కార్యక్రమాలు చేపట్టారు.

## అత్యంత వైభవోపేతంగా గోదాదేవి కళ్యాణం

నడిగూడెం, జనవరి 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో గోదాదేవి కళ్యాణం శనివారం అత్యంత వైభవోపేతం భకి శ్రద్దలతో చేపట్టారు. ధను ర్మాసంలో భాగంగా నిర్వహించిన కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కన్నుల విందుగా తిలకించారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయం, రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు మంగళ హారతులు, సారెతో ఆలయాలను సందర్శించి కళ్యాణంలో పాల్గొన్నారు. గోదాదేవి అమ్మవారికి సారెను, మంగళ హారతులను సమర్పించారు. ఆయా గ్రామాల ఆలయ అర్చకులు వరదాచార్యులు, చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. కళ్యాణం సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. కళ్యాణం ప్రాముఖ్యతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. గోదాదేవి కళ్యాణంతో వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాస వేడుకలు ముగిశాయి. మహిళలు ఈ సందర్భంగా అమ్మవారికి సారెతో పాటు వస్త్రాలను సమర్పించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

**In the court of**
**ADDITIONAL PRINCIPAL JUDGE, FAMILY COURT, BHOPAL**
**Presiding officer: श्रीमती शशिकांता वैश्य**
(आदेश 5 नियम 20 व्यवहार प्रक्रिया संहिता 1908 के अन्तर्गत प्रकाशन हेतु)
(RCSHM/0001372/2018)
मुदाराकोला वीरास्वामी....वादी
VS
मुदाराकोला राज्य लक्ष्मी...प्रतिवादी
Process Id-/2023
पेशी दिनांक :-15/02/2023
प्रेषिती-(1) मुदाराकोला राज्य लक्ष्मी पति मुदारकोला वीरास्वामी पता-5-41 ममता नगर स्ट्रीट अपोजिट टाउन पुलिस स्टेशन कोडाडा नालगोंडा जिला।
यह कि प्रार्थी मुदाराकोला वीरास्वामी ने आपके विरुद्ध धारा 13 हिंदू विवाह अधिनियम के लिए वाद संस्थित किया हैं। आपको इस न्यायालय में सूचना के प्रकाशन के 30 दिवस के भीतर वाद का उत्तर देने की लिये उपसंजात / हाजिर होने के लिये सम्मन किया जाता हैं, आप न्यायालय में स्वयं या किसी ऐसे प्लीडर (अधिवक्ता) द्वारा उपसंजात हो सकते हैं, जिसे सम्यक आनुदेश दिये गये हो और जो इस वाद में संबंधित सभी सारवान कथवों का उत्तर दे सके। आपको यह निर्देश भी दिया जाता हैं कि उस दिन अपनी प्रतिरक्षा का लिखित कथन प्रस्तुत करें और उस दिन ऐसे सब दस्तावेज जो आपके कब्जे या शक्ति में है पेश करें जिन पर आपका प्रतिरक्षा या मूजराई का दावा या प्रतिदावा आधारित हो, और यदि आप अन्य किसी दस्तावेज पर चाहे वह आपके कब्जे या शक्ति में हो अपनी प्रतिरक्षा या मुजरा के दावे या प्रतिदावे के समर्थन में साक्ष्य के रूप में निर्भर करते है तो ऐसी सभी दस्तावेज की लिखित कथन के साथ उपलब्ध की जाने वाली सूची में प्रविष्टि करें।
आपको सूचित किया जाता हैं कि यदि आप उपर बताई गई अवधि में इस न्यायालय में उपस्थित नहीं होंगे तो वाद की एक पक्षीय सुनवाई कर उसका निपटारा आपकी अनुपस्थिति में किया जायेगा। साथ ही यह भी सूचित किया जाता हैं कि यदि आप निराकरण मध्यस्थ के मध्यम से करने के इच्छुक हैं तो पीठासीन अधिकारी को अवगत करावें।
यह आज तारीख 13 जनवरी 2023 को मेरे हस्ताक्षर से और न्यायालय की मुद्रा लगा कर दिया गया हैं। टिप्पणी द्वारा 13 हिंदू विवाह अधिनियम अनावेदक के विरूद्ध दैनिक समाचार पत्र वार्ता नोटीस का प्रकाशन। कृपया ध्यान दे-यदि किसी कारणवश उणत तिथि को न्यायालय अवकाश पर रहेगा तो अदमी कार्यदिवस पर यह प्रकरण सुनवाई में लिया जायेगा।
**श्रीमती शशिकांता वैश्य**
**अति प्रधान न्यायाधीश**
**कुटुम्ब न्यायालय, भोपाल**

## అంగరంగ వైభవంగా గోదా రంగనాధుల కళ్యాణ మహోత్సవం

*కోదాడ రూరల్, జనవరి 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో శ్రీ సంతాన వేణు గోపాలస్వామి వారి ఆలయంలో భోగి పర్వదినం సందర్భంగా గోదా రంగనాధుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా భకి శ్రద్దలతో చేపట్టారు. దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధనాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు మహంకాళి రామప్ప శర్మ, రాకేష్ శర్మ వేదమంత్రాలతో కళ్యాణ క్రతువును శాస్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారిని అమ్మవారిని కళ్యాణ వేదికపై వేంచింపజేసి ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మహా సంకల్ప పఠనం, కన్యాదానం, జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాలు సమర్పణ కన్నుల పండుగగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు - సంధ్య దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి యాదా సురేష్, దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు, హనుమంతరావు, నందుల లక్ష్మీ నర్సింహశాస్త్రి, మాల్యాద్రి, వీరబాబు, వెంకన్న, బాబు, ఉపేందర్, అనిత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అభినందన సభ

*మునగాల, జనవరి 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముకుందా పురంలో వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డికి గ్రామస్తులు శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కుటుంబ సభ్యులను మండలంలోని మాధవరం, ముకుందా పురం ఆయా గ్రామాల నుండి ఆత్మీయులు అభినందన సభలో పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి కష్టపడి కృషి, పట్టుదలతో జిల్లా ఎస్పీగా పదోన్నతి చేపట్టడం, ఉన్నతాధికారుల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయి అధికారిగా ఉన్నప్పటికీ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు గ్రామస్తులను, విద్యార్థులను సంసిద్ధం చేయడం, ప్రజలను చైతన్యపరిచే విధంగా పలు సమావేశాలు ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఆయన అందించే సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, ఆత్మీయులు, బంధువులు, గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

## సామూహిక సీమంతాలు

*కోదాడ రూరల్, జనవరి 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని అల్వాలపురం గ్రామంలో కనగాల నర్సింహారావు నాగమణి దంపతులు శనివారం ముగ్గురు గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా నూతన వస్త్రాలు, గాజులు, పూలు అందజేసి కార్యక్రమం నిర్వహించారు. భోగి పండుగ నాడు సామూహిక శ్రీమంతం చేయడం వల్ల ఊరికి ఎంతో మంచి జరుగుతుందని వేద పండితులు వారణాసి ఉదయభాస్కర్ శర్మ తెలిపారు. అదే విధంగా గోవుకు కూడా శ్రీమంతం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాము, బద్రి, అర్జున్, కొండ, మౌనిక, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి పండుగ

*కోదాడ టౌన్, జనవరి 14 ప్రభాతవార్త*



పట్టణంలో భోగి పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేకువజామున మహిళలు వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టారు. ప్రధాన వీధుల్లో భోగి మంటలు వేసుకున్నారు. చలి కూడా తీవ్రంగా ఉండడంతో తెల్లవారే వరకు భోగి మంటలు వేసి కాపుకున్నారు. ఆలయాలను సందర్శించి ధనుర్మాస వేడుకల్లో పాల్గొన్నారు. భోగభాగ్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్ధించారు. స్థానిక కెవిస్ అపార్టుమెంట్‌లో సంక్రాంతి పండుగలో భాగంగా భోగి పండుగ రోజున భోగి మంటలు కార్యక్రమం నిర్వహించారు. తలంటు స్నానాలు చేసి భోగి మంటల చుట్టూ తిరుగుతూ గొబ్బెమ్మ అంటూ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి పాండు, ఆలేటి వేలాద్రి, కందిబండ ఉపేందర్, ఎస్వీ రమణారావు, కాళంగి వెంకటేశ్వర్లు, ఆధారపు మధుసూదన్, రంగిశెట్టి రంగారావు, ఒరుగంటి విజయలక్ష్మి, నాగుబండి పురుషోత్తం, నాగుబండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తనకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం

*మునగాల, జనవరి 14 ప్రభాతవార్త*




మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన దగ్గుబాటి కీర్తనకు గ్రామానికి చెందిన ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో సమిష్టిగా శనివారం లక్ష రూపాయల చెక్కును వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకస్మాత్తుగా పాఠశాలలో సంభ వించిన ప్రమాదంలో విద్యుద్ఘాతానికి గురై రెండు చేతులను కోల్పోవడం భాదాకరమన్నారు. తమ వంతుగా కీర్తనను ఆదుకునేందుకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరిత, శ్రీధర్, శ్రీనివాసరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి రూ. 2 లక్షలు విరాళం

*నడిగూడెం, జనవరి 14 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి రూ. 2 లక్షలు విరాళం ప్రకటించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, కోశాధికారి మహేష్ తెలిపారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు పసుపులేటి భిక్షం ఆయన కుమారుడు పసుపులేటి శ్రీనివాసరావులు రూ. 2 లక్షలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ పూజా కార్యక్రమాలను చేపట్టి వారు కుటుంబ సభ్యులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. వారిని కమిటీ సభ్యులు అభినందించారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు

*అర్వపల్లి, జనవరి 14, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం మన గ్రోమోర్ నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఎంపీపీ మన్నె రేణుక నర్సయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర లింగరాజు, గ్రోమోర్ మేనేజర్ ఎ. కృష్ణ, గ్రోమోర్ సిబ్బంది, వీబీకే సుజాత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి: డాక్టర్ ఆశ్రీత

*నూతనకల్, జనవరి 14, ప్రభాతవార్త:*



ఈ నెల 18 నుంచి జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైధ్యాదికారి డాక్టర్ కీసర ఆశ్రీత కోరారు. శనివారం మండల కేంద్రంలోని, గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో పరీక్షలు నిర్వహించి మందులతో పాటు అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తారమ్మ మాణిక్యమ్మ, జ్యోతి పుష్ప, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*మోతె, జనవరి 14, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన ఓర్సు రమేష్ అతని భార్యదేవి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి, స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ వారి ఆదేశానుసారం వారికి కుటుంబానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు 10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

*నూతనకల్, జనవరి 14, ప్రభాతవార్త:*



క్రీడలు శారీరక దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని స్నేహ బావాన్ని పెంపొందిస్తాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ఆరాధ్య పౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజులు అన్నారు శనివారం మండల పరిధిలోని శిల్పకుంట్లలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆద్వర్యంలో నిర్వహించిన గ్రామీణ క్రీడలను ప్రారంభించారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో అవన్నీ పెంపొందిస్తున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల నాయకులు అలిపురం సంజీవరెడ్డి, బొజ్జ శ్రీను, నాయకులు కుసు సైదులు, తొట్ల లింగయ్య, సోమయ్య, తిరుమల్లేష్, సందీప్, డివైఎఫ్ఐ నాయకులు బాణాల శివారెడ్డి, బాస్కర్‌రెడ్డి, తొట్ల హరీష్, ఆరోగ్య ఫౌండేషన్ సభ్యులు కృష్ణ, గొడిశాల లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి

### జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్

అర్వపల్లి, జనవరి 14, ప్రభాతవార్త:



క్రీడలు మానసికల్లాసానికి దోహదపడతాయని జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కాసర్లపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డు బద్రమ్మ రామలింగయ్య, క్రీడల నిర్వాహకులు ఎస్‌కే లతీఫ్, దబ్బెటి నరేష్, వేముల లక్ష్మణ్, ఉప్పుల లింగరాజు, వేముల గణేష్, ఉయ్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష మీడియా నాయకులపై దాడి వ్యక్తులను వెంటనే శిక్షించాలి

ఆత్మకూర్ఎస్, జనవరి 14, ప్రభాతవార్త:



ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన అఖిలపక్ష మీడియా సమావేశంపై దాడి చేసిన ఆత్మకూర్ఎస్ మండల పీఏసీఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణరెడ్డి అతని అనుచరులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, వారిని అరెస్టు చేయాలని ఆత్మకూర్ఎస్ మండల అఖిలపక్షాల ఆధ్వర్యంలో శనివారం ర్యాలీగా వెళ్లి ఆత్మకూర్ఎస్ పోలీస్ స్టేషన్ దగ్గర నిన్న దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నిరసన కార్యక్రమం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల అఖిలపక్ష నాయకులు, ఆత్మకూర్ఎస్ గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## బస్సు బోల్తా, తప్పిన ప్రమాదం

మోతె, జనవరి 14, ప్రభాతవార్త:



అదుపుతప్పి బస్సు బోల్తా పడిన సంఘటన మండల పరిధిలోని సూర్యాపేట ఖమ్మం జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున హుస్సేనాబాద్, మామిళ్లగూడెం గ్రామాల మధ్య చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం సాయి కృష్ణ ట్రావెల్స్‌కు చెందిన బస్ హైదరాబాద్ నుంచి చర్లకు వెల్తుండగా అతివేగంతో అదుపుతప్పి హుస్సేన్‌బాద్ గ్రామం సమీపాన ఎడమవైపు బోల్తా పడింది. బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది. ప్రమాదంలో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా భోగి పండుగ

మోతె, జనవరి 14, ప్రభాతవార్త:



భోగి పండగను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల లో శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటి ముంగిట వాకిళ్లను రంగరంగుల కలర్లతో ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. వాటిపై గొబ్బెమ్మలను ఉంచారు. తెల్లవారుజామున నుంచే బోగిమంటలతో చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు సందడి చేశారు.

# పండుగకు ఊరెళ్తున్నారా.. జాగ్రత్త...

చిట్యాలరూరల్, జనవరి 14, ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ నేపథ్యంలో అధికశాతం ఇళ్లకు తాళాలు వేసి సొంత ఊళ్లకు వెళ్లడం సాధారణం. ఇదే అదనుగా దొంగలు చెలరేగిపోతారు. గతంలో జరిగిన పలు దొంగతనాలకు తాళాలు ఉన్న ఇళ్లే కేంద్రమయ్యాయి. కాబట్టి ఊళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

**ఇలా చేయండి....**

. ఊళ్లకు వెళ్లే వారు తలుపులకు తాళాలు కనిపించకుండా వేయాలి, అడ్డుగా తెర వేయాలి. బంగారం, వెండి వంటి విలువైన వస్తువులను, నగదు ఇళ్లల్లో ఉంచకూడదు.

. పక్కింటివారికి చెప్పి వెళ్లడం, గదిలో, వరండాలో లైటే వెలిగేలా ఏర్పాటు చేసుకోవాలి



**గ్రామాల్లో గస్తీ పెంచుతాం..**

**నకిరేకంటి ఎస్ఐ ధర్మా**

పండుగకు ఇంటికి తాళం వేసి ఊరెళ్లేవారు తప్పనిసరిగా వీలు చేసుకొని తమ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో వివరాలు అందజేయాలి. ఒకవేళ ఈ అవకాశం లేకుంటే తమ ఇంటి చిరునామాలను మా చరవాణి నెంబర్లకు ఎస్ఎంఎస్, ఫోన్ చేసి చెప్పాలి. వారి ఇళ్లపై ప్రత్యేక నిఘా వేసి రాత్రిపూట గస్తీ పెంచుతాం. ప్రజలు సహకరించాలి

## రాజన్నను దర్శించుకున్న జాతీయ భక్తి అవార్డు గ్రహీత వంగపల్లి అంజయ్యస్వామి

### ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలి



యాదగిరిగుట్ట, జనవరి 14, ప్రభాతవార్త:

దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాజ రాజరాజేశ్వరస్వామి వారిని బోగి మకర సంక్రాంతి సందర్భంగా శనివారం జాతీయ భక్తి అవార్డు గ్రహీత వంగపల్లి అంజయ్యస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ వేధ పండితులచే వేదొచ్చరణ చేసి ఆశీర్వాదం చేసి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని శ్రీ స్వామివారిని కోరుకున్నట్లు అంజయ్యస్వామి తెలిపారు.

## భోగి రోజు కొనసాగిన దీక్షలు

రాజాపేట, జనవరి 14, ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని రఘునాదపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శనివారం 158వ, రోజు చుట్టుఉన్న గ్రామప్రజల సమక్షంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో బింగి బాలరాజు బింగిరమేష్ శెట్టి అశోక్, బింగిపాడు, గుర్రం సిద్ధిరములు, జాతకం పెద్దవెంకటేశం, బల్ల మురళి, ఎలగందుల శ్రీనివాస్ తదితరులు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్త పాడె మోసిన ఎంపిపి

నార్కట్‌పల్లి, జనవరి 14 ప్రభాతవార్త



పార్టీకి ఎల్లవేళలా విశ్వాసపాత్రునిలా ఉండి అన్ని కార్యక్రమాలలో పాల్గొన్న ఆత్మీయ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై మృతి చెందగా అంతిమ యాత్రలో పాల్గొని కార్యకర్త పట్ల తన విశ్వాసాన్ని చాటుకున్నారు నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి. మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన తొట్ల సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై మరణించడంతో శనివారం అతని అంతిమయాత్రలో పాల్గొని, పాడె మోసి భావోద్వేగానికి గురయ్యారు. నమ్ముకున్న కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట స్థానిక కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకురాలి మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, జనవరి 14 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీ వర్కర్స్ యునియన్ సీనియర్ నాయకురాలు ముప్పిడి ఎల్లమ్మ (59) అనారోగ్యంతో హరాన్మరణం చెందడంతో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయ్యన్న ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ శనివారం ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అరి ్పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికురాలిగా గత 30 సంవత్సరాలుగా గ్రామ పారిశుధ్యానికి ఎనలేని సేవ చేశారని, సిఐటియు సంఘ సభ్యురాలిగా కూడా ఎంతో పని చేశారని ఆమె సేవలను గుర్త చేసుకున్నారు. ఆమె మరణం సిఐటియుకు ఎంతో బాధాకరమని ఆయన అన్నారు. నివాళులు అర్పించిన వారిలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, సిపిఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు గాలి నర్సింహ్మా, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, దండు నాగరాజు, మంద గోపాల్, మంద ఎల్లయ్య, మంద శంకరయ్య, వెంకటయ్య, షకీల్, పార్వతమ్మ, నరసమ్మ, యాదయ్య, శ్రీను, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి సంబరాలు

నార్కట్‌పల్లి, జనవరి 14 ప్రభాతవార్త



తెలుగు వారికి పెద్ద పండుగ సంక్రాంతి పర్వం తొలి రోజు భక్షగి పండుగను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. వేకువఝామునే భక్షగి మండలు వేసి అందరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాతవస్తువులతో పాటు పాత చేదు జ్ఞాపకాలను, చెడు అలవాట్లను, చెడు ఆలోచనలను ఈ మంటల్లో ఆహుతి చేసి మంచి దారిలో నడిచేందుకు ముందుకు సాగాలని నాయకులు మండల వాసులకు శుభాకాంక్షలు తెలిపి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపి టిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, వేముల సత్తయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నార్కట్‌పల్లి, జనవరి 14 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మేజర్ గ్రామపంచాయితీ సనియర్ కార్మికురాలు ముప్పిడి ఎల్లమ్మ అనారోగ్యంతో హఠాన్మరణం చెందగా శనివారం ఆమె అంతిమ యాత్రలో పాల్గొన్న చిరుమర్తి ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు, వారికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట ఫౌండేషన్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# 5 ఆలయ ప్రాంగణంలో రంగవల్లులు తీర్చి దిద్దుతున్న మహిళలు

## గుట్టపైకి చేరిన పార్వతి అమ్మవారు

*నార్క ట్‌పల్లి, జనవరి 14 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాయలంలో ఆది నుండి ఆనవాయితీగా భోగి పండుగ రోజు అమ్మవారు మేళతాళాలతో గుట్టపైకి రావడం విశేష ం.శనివారం భోగి సందర్భంగా అమ్మవారిని శాస్రోక్తంగా పల్లకిలో గుట్టపైకి అర్చక బృందం మరియు ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో నేత్రపర్వంగా ఊరేగింపుతో గట్టుపైకి చేరారు.భోగి పండుగ మొదలు వార్షిక బ్రహ్మోత్సవాల వరకు అమ్మవారు స్వామి వారి గర్భగుడిలో ఉంటారు.ఈ సాంప్రదాయం ఎప్పటినుండో ఉంది.భోగి రోజు అమ్మవారు గుట్టపైకి చేరిన తరువాత రథసప్తమి అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, బ్రహక్ష్మత్సవాల ముగింపు తరువాత గజ వాహనంపై అమ్మవారు తిరిగి గట్టుక్రింది ఆలయంలోకి చేరుకుంటారు.అమ్మవారు గట్టుపైకి రానుండడంతో మహిళలు ఆలయ మహామండపం ముందు రంగురంగుల అందమైన రంగవల్లులతో స్వాగతం



పలికారు.స్వామి అమ్మవార్లు సంవత్సరంలో ఈ కొద్ది రోజులు మాత్రమే ఒక్క దగ్గర భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదిస్తారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.కార్యక్రమాలలో ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ,అర్చక బృందం, ఆలయ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గోదాదేవి కళ్యాణం

*మేళ్లచెరువు జనవరి 14 ప్రబాతవార్త*

నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదా రంగనాయకస్వామి కళ్యాణ మహో త్సవాన్ని కన్నుల పండువగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, వేదపండితులు ఇరువంటి శ్రీపాదశర్మ, సంతోష్‌శర్మల ఆధ్వర్యంలో ఆలయ ంలో ప్రతే ్యకంగా ఏర్పాటు చేసిన మం టపంలో వేద మంత్రాల మద్య కళ్యాణం నిర్వహించారు. అత ్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. భక్తులకు కావలసిన ఏరా ్పట్లను ఆలయ ధర్మకర్తలు పాల్వాయి శ్రీనివాసరావు, రమేష్‌లు పర్యవేక్షించారు. ఈ కళ్యాణమహోత్సవంలో సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, శివాలయ కమిటి చైర్మన్ రాచకొండరామకోటేశ్వరరావు, వాసవీక్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష ్మణ్, రాచకొండ అంజయ్య, కందిబండ



శ్రీనివాసరావు, గరణె ప్రతాప్, మురారిశెటి రమేష్, పాల్వాయి గోపాలకృష్ణ తదితరుల పాల్గొన్నారు.

## కన్నుల పండువగా భోగి మంటలు, గంగిరెద్దులు

*మేళ్లచెరువు జనవరి 14 ప్రబాతవార్త*



స్తానిక మై హో ం ఇండస్ట్రీయస్ శ్రీనగర్ కాలనీలో సంక్రాంతి వేడుకల కార్యక్రమాలో భాగంగా భోగిమంటలు, గంగిరెద్దులు, పలు ఆచార సాంప్ర దాయాలతో సాంస ్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అన్ని వీధులు రంగు రంగుల ముగ్గులతో ఉత్సవం ఘనంగా నిర్వ హించారు. సంక్రాంతి సంబరాలను ఆనందోత ్సవాలలతో జరుపుకునా ్నరు. ఈ కార ్య క్రమాలలో ప్లాంట్ హెడ్‌శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ డా.నాగేశ్వరరావు, ఉద్యోగులు, కార్మికులు, అన్ని కుటంబాల సభ ్యలు అధిక సంఖ్యలోపాల్గొనా ్నరు.

## సాంప్రదాయ సిద్ధంగా భోగి మంటలు

*నేరేడుచర్లటౌన్ జనవరి 14 ప్రభాతవార్త*



సం క్రాంతి పండుగ మూడు రోజులల్లో భాగంగా మదటి రోజు శనివాంరం భోగిపండుగను నేరేడుచర్లలో సాం ప్రదాయ సిద్దంగా జరుపుకున్నారు. సంక్రాంతి సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు కనిపించినప ్పటికీ మహళలు వేకువమజామునే గృహాల ముందు రంగు రంగుల రంవల్లులు వేశారు. చిన్న పెద్దా తేడా లేకుండా భోగి మంటలు వేశారు. సాయంత్రం చిన్నారులకు భోగిపండ్లు వేయడంతో ఆయా గృహాల సందడిగా కనిపంచాయి.

## రక్తదాన శిబిరానికి అన్యూహ్యా స్పందన

*నేరేడుచర్లటౌన్ జనవరి 14 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని పాత నేరడుచర్లలో స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండగను పాత నేరేడుచర్ల గ్రామస్తులు జనచైతన్య ట్రస్ట్ ఆధ్వ ర్యంలో నిర్వహించనున్న రక్ ్తదాశ శిబిరానికి ఆనూహ్య స్ప ందన లభి ంచింది, సుమారు 50వేల మందికిపైగా రక్తదానం చేశారు. అన్ని దానా ల్లోకెల్లా రక్తదానం ఎంతో విలువైందని, రక్తం నిల్వలు తకు ్కవగా ఉండటం వలన పలువురువురు రక్తం అందక మృత్యువాత పడుడుతున్నారని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య ట్రస్ట్ సభ్యులు వంశీ, సాయి, శ్రీపతి నవీన్, పాత నేరేడుచర్ల గ్రామస్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదా రంగనాయక కళ్యాణ మహత్సవం

*గరిడేపల్లి జనవరి 14 ప్రభాతవార్త*

గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివా రం అత్యంత వైభవంగా శ్రీగోదాసమేత రంగనాయకస్వామి కలా ్యణ మహోత్వవాన్ని నిర ్వహించారు. ధనురా ్మస ఉత్సవాలలో భాగంగా ఉదయం సుప్రభాతసేవ, అభిషేకం, విష్ణ ుసహ స్రనామార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగు సరోజనమ్మ, మాజీ చైర్మన్ యల్లావుల పిచ ్చయ ్య, ఆలయ మేనేజర్ కొంకపాక మృత్యు ంజయశాస్తి, ఆలయ పూజారి కాకులపాటి కృష్ణ వంశీ తదితరులు పాల్గొ నా ్నరు.



## రాఘవయ్య ఆశయాలు సాధించాలి

*గరిడేపల్లి జనవరి 14 ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాటయోదుడు పోటు రాఘవయ్య ఆశయాలను సాధించాలని ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి బాదె నర్సయ్య అన్నారు. శనివారం గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో పోటు రాఘవయ్య 12 5వ వర్ధంతి కార్యక్రమంలో పాలొ ్ని మాటా ్లడుతూ ప్రస్తుత ప్రభుత్వాల పాలనలో పేదవాడు పేదవానిగానే సంపా దన ఉందని, అధిక సంప ్న్నుడుగా ఎదుగుతున్నాడని, ఇలాంటి దోపిడి వ్యవస్థపై తాము పోరాడాల్సిన అవసరంఉందన్నారు. కమ్యూనిస్టులు సమ సమాజ నిర్మాణానికి పోరాడాలనా ్నరు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి, మండల రైతుసంఘం కార్యదర్శిబుచ్చిబాబు, కిరణ్, అశోక్, కందుల వెంకటేశ్వర్లు, పగడాలశ్రీను సమన్, చారి, దార మట్టయ్య, శ్రీను, నాగులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

*గరిడేపల్లి జనవరి 14 ప్రభాతవార్త*

పెండింగ్‌లోఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రదాన కార ్యదర్శి గుండె రాంబాబుగౌడ్ డిమాండ్ చేశారు. ఆయన గరిడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా పేద విద్యార్థులకు రూ.5వేల కోట్ల బకాయిలు చెల్లించకుండానే జాప్యం చేసు ్తండటం వలన బిసి,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విద్యకు దూరమయే ్య పరిస్థితి నెలకొందని, యాజమాన ్యం ఒత్తిళ్లతో విద్యార్థులు సతమతమవుతానిరని విచారం వ్యక ్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బకాయలు చెల్లించాలని,లేని పక్షంలో అన్ని జిల్లాల కలెక్టరేట్‌లను మట్టడిస్తామని చెప్పారు.

## ఘనంగా గోదాదేవి రంగనాధస్వామి కళ్యాణం

*నేరేడుచర్లరూరల్ జనవరి 14 ప్రభాతవార్త*

నేరేడుచర ్ల మండలంలోని పెంచికల్‌దిన ్న గ్రామంలోని కోదండ రామాలయంలో శనివారం మకర సం క్రాంతి, భోగి పండుగల సందర్బంగా శ్రీగోదాదేవి రంగనాధస్వామి కళ్యాణం సాంప్రదాయబద్దంగా అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వ హించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నెరజాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 14 ప్రభాతవార్త*



మండలంలోని బూరుగడ్డ గ్రామంలోశ్రీరామాంజనేయ ఆసరా స్వచ్ఛంద సంస్థ నాట్యకళామండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానోత్సవంలో గ్రామ సర్ప ంచ్ షేక్ సలీమారంజాన్, తన్నీరు పుష్పావతి, చీకూరి లీలావతిలు పాల్గొనా ్నరు. ప్రథమ బహుమతి గూడెపు రాధిక, ద్వితీయ బహుమతి కొత్తపల్లి స్వతంత్ర, గంధం నవ్య, చతుర్ధ బహుమతి మాడుగల నాగలక్ష్మిలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ చిమట సైదులు, ఆవుల వెంకటయ్య, వైస్ చైర్మన్ ఎం.చినమల్లయ్య, టి.మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన సందోహంగా గోదా కళ్యాణం

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 14 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గోదాకళ్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం విష్ణుసహస్రనామం, గోదా రామానుజ అష్టోత్తరాలు, అమ్మవారిని తులసీ మాలలతో, పూలమాలలతో, పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి భద్రపీఠంపై మండంలోఅధిష్టింపజేశారు. అనంతరం విశ్వేక్సే నారాధన, వాసు దేవ పుణ్యావాచనం, కంకణధారణ జరిపారు. ముహుర్తానికి కన్యా దానం జరిపి జీలకర్రను అమ్మవారికి స్వామివారికి శిరస్సున అర ్చక సా ్వములు అలంకరింపజేశారు. సూత్రధారణ, తలంబ్రాలు, మేళ తాళాల మద్య అందంగా జరిపించారు. ఈవో గుజ్జుల కొండారెడ్డి కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఏరకమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్య క్రమంలో స్థానాచార్యులు, అర ్చకులు, దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు, పురప్రముఖులు, మహిళలు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీగోదా రంగనాథస్వామి కల్యాణం



**కట్టంగూర్, జనవరి 14 ప్రభాతవార్త**

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శనివారం గోద రంగనాయస్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. వేదపండితులు రామడుగు శ్రీనివాస్, అశ్విణ్‌కార్తీక్‌శర్మల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మండలకేంద్రమైన కట్టంగూర్ లోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో శ్రీగోదాదేవి శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో శ్రీగోదాదేవి శ్రీనివాస కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళహారతి, తదుపరి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రాత్రి స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు కోమటి భాస్కర్, ఇల్లెందుల గోపీనాథ్, కోమటి నరిసింహ, కాపుగంటి గోపి, రెడ్డిపల్లి సైదులు, ఇల్లెందుల కృష్ణమూర్తి, ఒరుగంటి హరిబాబు, ఇల్లెందుల రాంమూర్తి, మీలా వేణు, పోగుల నగేష్‌గౌడ్, ఐతగోని లక్ష్మీనారాయణ, ఇల్లెందుల కిరణ్, ఇల్లెందుల నరేష్, బండారు అరుణ్, కడవేరు కృష్ణవేణి, గీత తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప అభిషేక పూజాలో పాల్గొన్న ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 14:**



మకర సంక్రాంతి సందర్భంగా హాలియా మున్సిపాలిటీలోని రామాలయంలో నిర్వహించిన శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి అభిషేక కార్యక్రమంలో ఎమ్మెల్యే నోముల భగత్ శనివారం పాల్గొన్నారు. ఈసందర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహం వద్ద అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ సలహాదారులు వెంపటి శంకరయ్య, చెరుపల్లి ముత్యాలు, సురభి రాంబాబు, చాపల సైదులు, గురుస్వాములు పానుగంటి మల్లయ్య, గోవింద్, రాంబాబు, రావిళ్ల చెన్నయ్య, చిన్న, శ్రీను, రమణారెడ్డి, కృష్ణయ్య, బాలకృష్ణ, సందీప్, రాజు తదితర ముఖ్య నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భోగి పండుగ రోజు ఇంటి ముందు ముగ్గులు వేసిన ప్రభ్వుత విప్



**యాదగిరిగుట్ట, జనవరి 14, ప్రభాతవార్త:**

ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి భోగి పండుగ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని తన నివాసం గృహం ముందు ప్రత్యేకంగా ముగ్గులు వేశారు. వివిధ రంగులతో ముగ్గును అలంకరించి పండుగ ప్రాశస్త్యాన్ని తెలిపారు. ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని ఆమె కోరారు.

## భోగి పండుగ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట, జనవరి 14, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో భోగి పండుగ సందర్భంగా శనివారం జరిగిన భోగి పండుగ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలేరు నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

## నర్సాపూర్ సిఐ షేక్‌లాల్ మదార్ ఆర్థిక సహాయం

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 14 ప్రభాతవార్త**



మండలంలోని బూరుగడ్డ గ్రామంకు చెందిన కోటి ఈశ్వర్ అనారోగ్య కారణంగా సూర్యాపేట జిల్లా ఏరియా ఆస్పత్రిలో వెంటిలేటర్ మీద చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసుకున్న అదే గ్రామానికి చెందిన షేక్ లాల్‌మదార్‌రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన కుక్కడపు శివ రూ.1000లు ఆర్థికసహాయం అందించడం జరిగింది.

# సీనియర్ సిటిజన్స్ సంక్రాంతి సంబరాలు

**జగిత్యాల,ప్రభాతవార్త :**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భోగి సంక్రాంతి పండుగల సంబరాలను నేతాజీ కళాశాల ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కె.కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిపల్ చైర్మన్ జిఆర్.దేశాయ్‌లు, సభాధ్యక్షులుగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో కళాకాంతులను నింపే పండుగ సంక్రాంతి అని అన్నారు. వయోధికులకు భరోసా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్రాంతి కానుకగా వయోవృద్ధుల సంరక్షణ చట్టంలో సవరణలు చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గత ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, సహాయ అధ్యక్షులు పిసి హన్మంతరెడ్డి, రఘుపతి, మహిళా కార్యదర్శి కరుణ, నాయకులు వి.ప్రకాష్, పూసాల అశోక్‌రావు, సత్యనారాయణ, ఎండి యాకూబ్, హన్మండ్లు, పబ్బా శివానందం, రాజ్‌మోహన్, వేణు గోపాల్‌రావు, ఉప్పుగళ్ల మురళిధర్, జిల్లా, డివిజన్ మండలాల, గ్రామా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంప్రదాయాలకు ముగ్గుల పోటీలు ప్రతీక

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 14:**

తెలంగాణ సంప్రదాయాలకు ముగ్గుల పోటీలు ప్రతికగా నిలుస్తాయని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సతీమణి కుందూరు సుమతి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించేకొని శనివారం హాలిగలోని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, చింతల దీప్తి అధ్వర్యంలో అకాంక్ష పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి రావులపాటి దుర్గాదేవి, రెండవ బహుమతి రేష్మా, మూడవ బహుమతి అక్షయ, నాల్గవ బహుమతి జినాగేంద్ర, ఐదవ బహుమతి గాయత్రిలు గెలుపొందగా బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీల్లో సుమారు 150 మంది పాల్గొన్నారు. అనంతరం కుందూరు సుమతిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, పొదిల కృష్ణ, కుక్కడాల అంజనేయులు, కుందూరు రాజేందర్‌రెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, నెర్మటి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను ఉపయోగిస్తే చట్ట ప్రకారం చర్యలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

సంక్రాంతి పండుగకు గాలి పటాలతో పాటు పక్షులను ఎగరనిద్దామని చైనా మంజాతో తలెత్తే అనర్థాలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశించారని సిఐ కిశోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ గాలి పటాలు ఎగరడం కోసం వినియోగించే మాంజా పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హానీ చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రెబ్యూనల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నిషేదించడం జరిగిందని, ఈ యొక్క చైనా మాంజాను నిల్వచేసిన, రవాణా చేసిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ యొక్క చైనా మాంజాను ఎవరైనా తయారుచేసిన, లేదా అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలిపాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత అధికారులు గాలి పటాలు అమ్మే దుకాణాలను తనిఖీ చేయడం జరిగిందని, కొన్ని దుకాణాలలో చైనా మాంజా దారాలు దొరికిందని వాటిని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.



## అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం

*అర్వపల్లి, జనవరి 14, ప్రభాతవార్త:*



జాజిరెడ్డిగూడెం శ్రీ యోగానంద లక్ష్మీనరసిహాస్వామి దేవాయలంలో గోదా దేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం మహిళలు మంగళహారతులతో దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం దేవాలయ పూజారులు గోదాదేవి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి రామరాజు, అమృత రావు, రామరాజు రమణ, సుతారపు సోమశేఖర్, ఎంపీటీసీ నర్సింగ నాగమ్మ, శ్రీనివాస్‌గౌడ్, దాసరి సోమయ్య, కీర్తి వెంకటేశ్వర్లు, కోటమర్తి మల్లయ్య, కుంబం మల్లయ్య, శిగ రవి, సుతారపు పిచ్చయ్య, పున్న హరి, మీలా బిక్షం, మీలా వెంకన్న, కొండకింది వెంకటరెడ్డి, పూజారులు రాంబాబు, అయ్యాగారు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

*పెన్‌పహాడ్, జనవరి 14, ప్రభాతవార్త:*



క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందించి మానసిక ఉల్లాసాన్ని కలిగి స్తాయని మహమ్మదాపురం సర్పంచ్ కొండేటి రజిని సుధాకర్ అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మొహమదాపురం గ్రామంలో నిర్వ హిస్తున్న కీర్తి శేషులు గుండు వెంకన్న జ్ఞాపకార్థం జిల్లా స్థాయి కబడ్డీ పోట లను శనివారం తన భర్త టీఆర్ఎస్ నాయకులు కొండేటి సుధాకర్ చేతుల మీదుగా క్రీడలను ప్రారంభించి ఈ సందర్భంగా రజిని సుధాకర్ మాట్లా డుతూ శాంతియుత వాతావరణంలో టోర్నమెంట్ కొనసాగించాలని క్రీడలతో గెలుపు ఓటములను సమానంగా బావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్

*మోతె, జనవరి 14, ప్రభాతవార్త:*



ఈ నెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ తొలి బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమా వేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18 నుండి జరిగే కంటి వెలుగు కార్య క్రమంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. మోతె మండలం నుండి సుమారుగా 5000 మందికి పైగా సభకు వెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలరు వెంకటేశ్వరరావు, పీఏసీఎస్సీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దేవుల, శ్రీనివాస్‌గౌడ్, యూత్ అధ్యక్షులు జానీ పాషా, నాయకులు రామకోటయ్య, మిక్కినేని సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు పేలుళ్ళ క్రషర్ నిలిపి వేసే వరకు ఆందోళన చేస్తాం

### బీఆర్ఎస్ నాయకుడు పీఏసీఎస్ చైర్మన్‌ను వెంటనే అరెస్టు చేయాలి

*ఆత్మకూర్ఎస్, జనవరి 14, ప్రభాతవార్త:*

పెద్దగట్టు పేలుళ్ల క్రషర్ నిర్వహణ నిలిపి వేసే వరకు ఆందోళన తప్పదని, అఖిలపక్షాల నేతలపై దాడికి పాల్పడిన పీఏసీఎస్ చైర్మన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ ఆత్మకూర్ఎస్ మండల కేంద్రంలో శనివారం అఖిలపక్షాల ఆద్వర్యంలో బారీ ర్యాలీ నిరసనలో పాల్గొన్న అఖిలపోక్షాల నాయకులు అన్నారు. కాంగ్రెస్, బీజేపీ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సుమారు 200 మందితో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ నాయకులు దేగల వెంకటకృష్ణ, కాంగ్రెస్ నాయకులు తంగేళ్ల వీరారెడ్డి, బీజేపీ మండల అద్యక్షులు పందిరి రాంరెడ్డి మీడియాతో మాట్లాడారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణరెడ్డి తన ఇష్టాను సారంగా పెద్దగట్టుపై బ్లాస్టింగ్ చేపడుతున్నాడని, క్రషర్ నిర్వహిస్తున్నాడని వారు ఆరోపించారు. తమ పంట పొలాలలకు నివాస గృహాలకు నష్టం



జరగడే కాకుండా కలుపిత వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. నష్టపోయిన రైతులు హైకోర్టుని ఆశ్రయించినప్పటికి హైకోర్టులో స్టే ఉన్నప్పటికి అధికార పార్టీని అడ్డం పెట్టుకొని దొడ్డిదారిన తప్పులు అనుమతులు పొందారని ఆరోపించారు. రైతులు పక్షాలు ఈ విషయపై మీడియా సమావేశం ఏర్పాటు చేయగా వారిపై పిర్యాదు చేసే రెండు రోజులు గడుస్తున్నా పోలీసులు చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన సత్యనారాయణపై చర్యలు తీసుకొని పెద్దగట్టుపై పేలుళ్లను క్రషర్ నిర్వహణలో నిలిఎ వేయాలంటూ డిమాండ్ చేశారు. అఖిల పక్షాల నిర్ణ యాలను పట్టించుకోనట్లయితే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఏఎస్ఐ అంతిరెడ్డి నిరసన కారులతో మాట్లాడి ఉన్నతా ధికారులకు సమాచారం ఇచ్చి వారి సూచనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కందాల వెంకటరెడ్డి, న్యూడెమోక్రసీ నాయకులు వెంకటకృష్ణ, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పందిరి రామిరెడ్డి, నాయకులు తంగళ్ల వీరారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, పాండు నాయక్, సత్య నారాయణరెడ్డి, కరుణాకర్, బీజేపీ నాయ కులు సైదులు, వీరేందర్, నరేందర్, కోటేష్, యాదగిరి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజకీయాలను ప్రభావితం చేసే విధంగా ఖమ్మం సభను జయప్రదం చేయండి

### ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

*తుంగతుర్తి, జనవరి 14, ప్రభాతవార్త:*

దేశ రాజకీయాలలో ప్రభావితం చేసే విధంగా ఖమ్మంలో ఈ నెల 18న జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బహిరంగ సభకు నియోజకవర్గం నుండి 25 వేల మందికి పైగా కార్యకర్తలు తరలివెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పులు తెచ్చేందుకు కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ స్థాపించారని, సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరుస్తూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షులు రజాక్, ఎంపీపీ గుండగాని కవిత



రాములుగౌడ్, నాయకులు గుడిపాటి సైదులు, తాటికొండ సీతయ్య, కటకం వెంకటేశ్వర్లు, గుండగాని రాములుగౌడ్, పులుసు యాదగిరితో పాటు వివిధ మండలాల జడ్పిటీసీలు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పీఏసీఎస్ చైర్మన్‌లు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

# భోగభాగ్యాల భోగి ఆష్టైశ్వర్యాల సంక్రాంతి

### పల్లెల్లో మొదలైన పండుగ సందడి

### నృత్యాలతో సందడి చేసిన రైతులు, యువత

*పెన్‌పహాడ్, జనవరి 14, ప్రభాతవార్త:*

రైతులకు, పల్లె వాసులకు ప్రీతి కరమైన సంక్రాంతి పండుగ సందర్భంగా పల్లెలలో నూతన శోభ సంతరించుకుంది. పట్నాల నుండి పల్లెలకు చేరుకున్న ప్రజలు ఆటా, పాటలతో సందడి చేస్తున్నారు. పిండి వంటలు, బోగీ మండటల చుట్టూ జాన పద పాటలకు నృత్యాలు చేస్తూ బోగీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పెన్‌పహాడ్ మండలం నాగుల పహాడ్ పంచాయితీ పరిధిలోని దుబ్బగూడెం గ్రామంలో రైతులు, యువత బోగీ పండుగ వైభవంగా జరుపుకున్నారు. పంటలను చీడ పీడల నుండి రక్షించాలని ప్రార్ధిస్తూ, సంప్రదాయ బద్దంగా పూజలు చేసి బోగీ మంటలు వేశారు. గ్రామంలో రైతులు, యువతీ, యువకులు ఒక చోట చేరి చేసిన నృత్యాలు ఆకట్టుకున్నారు. మహిళకు ప్రతికరమైన పండుగ సంక్రాంతి అందుకే రంగురంగుల ముగ్గులను వేసి చూపరుల మనస్సును ఆకట్టుకుంటారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆయా





గ్రామంల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన మహిళలకు బహుమతులు అందజేస్తారు. మండల ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్పిటీసీ మామిడి అనిత అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

*నూతనకల్, జనవరి 14, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచి తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి ఆద్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, బాలికలు ఈ ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులను శోభాయమానంగా వేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం వలన అందరిలో స్నేహబావం పెంపొందుతుందని పండుగ సమయాల్లో మహిళలంతా ఉత్సాహంగా ఉంటారని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు అంజయ్య, నాయకులు సామ ఉపేందర్‌రెడ్డి, పజల్ రెహమాన్, గ్రామ పెద్దలు, మహిళలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

చౌటుప్పల్, జనవరి 14 (ప్రభాతవార్త

వృద్ధులు, అనాధలకు సేవ చేయడమే తమ లక్ష్యమని ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు చైర్మన్ బోదుల మురళి అన్నారు. మురళి జన్మదినం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడంతో పాటు అత్యవసర స్థితిలో ప్రాణాలు కాపాడే విధంగా రక్తదానాలు చేస్తూ మరికొంత మందిని ప్రేరేపించే విధంగా సమాజంలో మార్పు దిశగా ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు పాటుపడుతుందన్నారు. ట్రస్టును స్థాపించిన అనతి కాలంలోనే వందకు పైగా వందకు పైగా అన్నదానాలు, 14 సార్లు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చలి కాలంలో వృద్ధులకు తమవంతుగా దుప్పట్లను



అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్టు సహాయకులు రిజ్వాన్, బోదుల నరేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## సర్వీసు రోడ్డులో ప్రయాణికులకు అంతరాయం కలిగించొద్దు : ఏసిపి ఉదయ్‌రెడ్డి

చౌటుప్పల్, జనవరి 14 (ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్టీసి బస్టాండ్ నుంచి వలిగొండ క్రాస్ రోడ్డు వరకు సర్వీసు రోడ్డులో అక్రమంగా ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఏర్పాటు చేసుకున్న తోపుడు బండ్లు, వాహనాలను చౌటుప్పల్ ఏసిపి ఉదయ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తొలగించి ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించారు. సర్వీసు రోడ్డులో ఏర్పాటు చేసుకున్న పూలు, పండ్లు, ఇతర చిరు వ్యాపారులకు అవగాహన కల్పించారు. వాణిజ్య సముదాయాల ముందు సైతం వాహనాలను క్రమ పద్ధతిలో ఉంచుకోవాలని, సర్వీసు రోడ్డు వెంట ప్రయాణించే ప్రయాణికులకు అసౌకర్యంగా రోడ్లపై వాహనాలను నిలుపరాదన్నారు. వెంటనే స్పందించిన పండ్లు, పూల బండ్ల నిర్వాహకులు తమ బండ్లను వెనక్కు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనిల్, సైదులు, సీత



పాండు, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, ఆర్ఎస్ఐ జాని యాదవ్, సివిల్, ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు: రంగారెడ్డి

మిర్యాలగూడ క్రైం, జనవరి 14 (ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాలల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం ఐద్వా, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం సంక్రాంతి అని, ముగ్గుల ద్వారా మహిళల్లో సృజనాత్మకత చాటుకుంటారన్నారు. మహిలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డబీర్ ప్రకార్ మల్లేష్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి, మంగారెడ్డి ,



పరశురాములు, అయూబ్, గాదె పద్మ, గోవర్ధని, బాబు, అరుణ, యాదగిరి

## క్రీడల్లో ప్రతిభ చూపి ఉన్నతస్థాయి ఎదగాలి: వైస్‌ఎంపిపి సైదులు

దొండవారిగూడెం(మిర్యాలగూడరూరల్), జనవరి 14 (ప్రభాతవార్త

గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభ చూపి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ మండల వైస్‌ఎంపిపి అమరావతి సైదులు అన్నారు. శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామంలో నిర్వహిచిన కబడ్డీ పోటీలను స్థానిక సర్పంచ్ ఎలకాని సుజాతరమణ, జేత్యాతండా సర్పంచ్ పాశం నర్సింహారెడ్డితో కలిసి ఆయన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గ్రామీణస్థాయిలో రాణించి జాతీయస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి-నక్క వృద్వి టీమ్, ద్వితీయ-నూకల నవీన్‌టీమ్, తృతీయ- గుండ నాగరాజు, చతుర్థ-నాగరాజు టీమ్‌లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుశీల, ఏడుకొండలు, దొండ శ్రీను, మంగమ్మ, మాజీ ఎంపిటిసి ఈశ్వర్‌నాయక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గోదాదేవి కళ్యాణం

బొర్రాయిపాలెం(త్రిపురారం), జనవరి 14 (ప్రభాతవార్త

పవిత్ర ధనుర్మాసం ముగింపు సందర్భంగా మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వేంచి ఉన్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం గోదాదేవి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా, కన్నులపండుగగా నిర్వహించారు. వేదపండితులు సంజయ్‌త్రిపాఠి కిరణ్‌శర్మ, బినయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దంపతులకు శ్రీరంగనాథునికి తన జీవితాన్ని అర్పించిన మహా భక్తురాలు గోదాదేవి అని అందులో భాగంగానే 30 రోజుల ధనుర్మాసంలో సాగే శ్రీ ఆండాల్ అమ్మవారి తిరుపావై అనంతరం గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాసం ముగిస్తుందన్నారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలచే వేసి కోలాటంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కోలాహలంగా సందడిగా మారి పండుగ వాతావరణం నెలకొంది. ఈ ఉత్సవానికి బొర్రాయిపాలెంతో పాటు వివిధ గ్రామాల నుండి వందలాది మంది భక్తులు పాల్గొని స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ



చౌటుప్పల్, జనవరి 14 (ప్రభాతవార్త

దివీస్ ల్యాబొరేటరీస్ ఉద్యోగులు దివ్వెల నాగేశ్వరరావు, రామకృష్ణ సహచర ఉద్యోగుల సహకారంతో మండలంలోని దివ్యాంగులకు సమకూర్చిన నిత్యవసర వస్తువులను ఎస్ఐ సైదులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ అంగవైకల్యంతో మనో ధైర్యాన్ని కోల్పోవద్దని, దాతల సహకారం, మనో నిబ్బరంతో ముందుకు సాగాలన్నారు. దివ్యాంగులకు సేవ చేయాలన్న లక్ష్యంతో నిత్యవసర సరుకులను సమకూర్చిన దాతలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దివీస్ ఉద్యోగులు ఎస్.కృష్ణం నాయుడు, చిన్నబాబు, శివరాం, తాతారావు, దుర్గారావు, సురేష్, ప్రసాద్, భుజంగరావు, లక్ష్మీనారాయణ, కృష్ణ, కత్తుల బాలకృష్ణ, సంజీవ మహేష్, రవీందర్, సంపత్, వినోద్ తదితరులున్నారు.

## డివైఎఫ్ఐ, ఐద్వాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు


చౌటుప్పల్, జనవరి 14 (ప్రభాతవార్త



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని డివైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐల సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్‌లోని పలు వార్డుల్లో ముగ్గులు, కబడ్డీ, క్యారంబోర్డు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు దేవ రాజు, ఎండి.ఖయ్యూంలు మాట్లాడుతూ యువతీ, యువకులు ఉత్సాహవంతంగా పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు సుర్కంటి బలరాంరెడ్డి, నరేష్, ఆజం, భరత్, నరేష్, ఐద్వా నాయకురాలు ఎండి.రేష్మా, అండాలు, ఊదరి నవనీత, దాసరి ప్రకాష్, ఇట్టగోని విగ్నేష్, మనోజ్ తదితరులున్నారు.

## రైల్వే స్టేషన్‌కు వీధి దీపాలు ఏర్పాటు

మిర్యాలగూడ రూరల్, జనవరి 14 (ప్రభాతవార్త



అంధకారంలో ఉన్న రైల్వేస్టేషన్ రోడ్డు గురించి ఇటీవల జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ లెక్చరర్ ముడుంబై రామానుజాచార్యులు ఇటీవల కేంద్ర రైల్వే మంత్రి వైష్ణవ్‌కి ఇమెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. మెయిల్‌కి స్పందించిన మంత్రి గుంటూరు రేంజ్ రైల్వే ఉన్నతాధికారులను అప్రమత్తం చేయగా వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రక్షణ సౌకర్యం కోసం తక్షణమే లైట్లు ఏర్పాటు చేయడం పట్ల శనివారం మిర్యాలగూడ రైల్వేస్టేషన్ మేనేజర్ తారకేశ్వరరావుని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి


### ...ఆర్‌డివో జయచంద్రారెడ్డి

తిప్పర్తి,14జనవరి,ప్రభాతవార్త:

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని నల్లగొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం సంక్రాంతి సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో 10 గ్రామాలలోనిర్వహించిన ముగ్గులు,క్రికెట్ టోర్నమెంట్ పోటీల విజేతలకు ఆయన బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు జనవిజ్ఞాన వేదిక ,ఈతరం యూత్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబేలా ముగ్గుల పోటీలు నిర్వహించడం,అదేవిదంగా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందేలా క్రీడా పోటీలు నిర్వహించడం శుభపరిణామం అన్నారు.మాజీ జెడ్‌పిటిసి ముదిరెడ్డి సుదాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలు ,మూడనమ్మకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సి బాధ్యత యువతపై ఉందన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, మన్నెం భిక్షం,భీమగాని గణేష్,తుమ్మల పద్మ, ఊట్కూరుమధుసూదన్‌రెడ్డి, దండంపల్లి సరోజ, ఆకటి లింగయ్య, గంటకంపు రమణయ్య, జంజరాల సైదులు,రాకేష్‌రెడ్డి మైల సైదులు,సురేష్, గౌతమి, ఉమ,భిక్షం,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మోతె, జనవరి 14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన ఒర్సు రమేష్ అతని భార్యదేవి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి, స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ వారి ఆదేశానుసారం వారికి కుటుంబానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు 10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

నూతనకల్, జనవరి 14, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచి తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి ఆద్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, బాలికలు ఈ ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులను శోభాయమానంగా వేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం వలన అందరిలో స్నేహభావం పెంపొందుతుందని పండుగ సమయాల్లో మహిళలంతా ఉత్సాహంగా ఉంటారని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు అంజయ్య, నాయకులు సామ ఉపేందర్‌రెడ్డి, పజల్ రెహమాన్, గ్రామ పెద్దలు, మహిళలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఖడ్గం బహుకరించిన అభిమాని



నల్లగొండఅర్బన్,14 జనవరి,ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి వీరాభిమాని ఖడ్గం బహుకరించారు.హైద్రాబాద్ నిమ్స్ హాస్పిటల్ వాటర్ నారాయణ భోగి పండుగ సందర్భంగా శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో భూపాల్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపి,ఖడ్గం బహుకరించారు. నల్లగొండలో ఎమ్మెల్యే చేస్తున్నఅభివృద్ధి, ప్రజలకు చేస్తున్న సహకారాన్ని చూసి ఆయనకు వీరాభిమానినయ్యానని నారాయణ తెలిపారు.ఆయన ఆయురారోగ్యాలతోఉండాలని, జిల్లా అభివృద్ధికి తోడ్పడుతూ ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ద్వారా నల్లగొండ జిల్లానుండి ఏ పేషెంట్ వచ్చినా వాళ్లకు నిమ్స్ హాస్పిటల్‌లో ఉంటూ సేవచేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.

## పూజిత అపార్ట్‌మెంటులో రంగవల్లులు

నల్లగొండ కల్చరల్,14జనవరి,ప్రభాతవార్త:

నల్లగొండ పట్టణంలోని పూజిత అపార్ట్‌మెంట్‌లో శనివారం భోగి సందర్భంగా నిర్వహించిన రంగవల్లుల కార్యక్రమంలో మహిళలు, చిన్నారు పాల్గొని ముగ్గులు వేశారు.ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు లెంకల సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కత్తుల రవీందర్, ఆరోగ్యం, యాదయ్య,శ్రీశైలం, శ్రీరాములు, శోభారాణి ,స్వరూప,ఎర్ర సుశీల,కళ్యాణి, శకుంతల,విజయ,సులోచన, కె.సుజాత,గ్రీష్మ,కమిటి సలహాదారులు, ముఖ్యులు పాల్గొన్నారు.

# భోగి పండుగ వేడుకలు

నల్లగొండఅర్బన్,14 జనవరి,ప్రభాతవార్త:

బిజెపి ఫ్లోర్‌లీడర్ బండారు ప్రసాద్ నివాసంలో భోగి పండుగ వేడుకలు శనివారం ఆనందోత్సాహాలతో వైభవంగా నిర్వహించారు. బంధుమిత్రులు ,కుటుంబ సభ్యులతో కలిసి భోగిమంటలు వెలిగించి ఉత్సాహంగా గడిపారు. హరిదాసు కీర్తనలు, సంక్రాంతి పాటలతో పండుగ సంబరాలు అంబరాన్నంటాయి.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి , సంప్రదాయాలను పండుగలు ప్రతిబింబిస్తాయని,భోగిమంటలు, పిండివంటలు,గోపూజతో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకోవడం తెలుగు ప్రజల ఆనవాయితీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్,డాక్టర్ పుల్లారావు, బొజ్జనాగరాజు, గుర్రం వెంకన్న, వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు,డాక్టర్ అనిత,ఆంజనేయులు, శ్రీనివాస్, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు మృతి

తిప్పర్తి,14జనవరి,ప్రభాతవార్త:



తిప్పర్తి మండల ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్టు నీల వారికుమార్(52)శనివారం మృతిచెందారు.శనివారం మాధ్యాహ్న ఛాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు చికిత్స నిమిత్తం నల్లగొండలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లగా హరికుమార్ అప్పటికే హరికుమార్ చనిపోయినట్లు వైద్యులు తెలపడంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగారు..గత 12సంవత్సరాలుగా జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. పత్రికారంగానికి వారు చేసిన సేవలు మరువలేనివని, హరికుమార్ మరణం తీరని లోటని మండల జర్నలిస్టులు అన్నారు.హరికుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

# బిసిల కులగణన కోరుతూ సిఎంకు లేఖలు

మిర్యాలగూడ అర్బన్, జనవరి 14 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా బీహార్ తరహాలో తెలంగాణలో బిసిల కులగణన చేపట్టాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిఎం కెసిఆర్‌కు ఉత్తరాల ద్వారా విన్నవించినట్లు పేర్కొన్నారు. ఈనెల 21న నుండి బీహార్లో కుల గణన ప్రారంభం కానుందని, దీన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కులగణన ద్వారా అయా కులాల ఆర్థిక సామాజిక పరిస్థితులు గుర్తించి తగిన ప్రాధాన్యత ఇస్తాయన్నారు. రాష్ట్రంలో కోటి మంది బిసి మహిళలు ఓటు హక్కు కలిగి ఉన్నప్పటికీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఒక్క బిసి మహిళకు కూడా ప్రాతినిధ్యం దక్కపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, నాగేశ్వర్‌రావు, రవి, ఫారుక్, జయరాజ్, మురళి, మురళిముదిరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాచందర్‌నాయక్ కుటుంబానికి పరామర్శ

త్రిపురారం, జనవరి 14 ప్రభాతవార్త



ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్ కుటుంబాన్ని శనివారం మండలంలోని సత్యంపాడ్ గ్రామంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతకు ముందు శివ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట చిట్టిబాబు, ఎండి షోయబ్, సర్పంచ్ రవీందర్‌నాయక్, జానయ్య, లింగమంతుల స్వామి దేవస్థానం చైర్మన్ కోడి సైదయ్య, వై.వెంకటేశ్వర్లున్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో



### భోగివేడుకలు

నల్లగొండఅర్బన్,14 జనవరి,ప్రభాతవార్త:

భోగి సందర్భంగా శనివారం నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో భోగి వేడుకలను కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులతో కలిసి ఆనందోత్సాహలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా నల్లగొండ ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మనిషిలో కోపం, ద్వేషం, స్వార్థం, సంకుచితత్వం నశించాలని,ప్రేమ,కరుణ,ఆత్మీయత,త్యాగం ,సహనం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ వేడుకలలో గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి,కనగల్ ఎంపిపి కరీంపాషా, సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి,దోటి శ్రీనివాస్, పట్టణ పార్టీ కార్యదర్శి భువనగిరి దేవేందర్,అధికార ప్రతినిధి సంధినేని జనార్ధన్‌రావు, గుండ్రెడ్డి యుగంధర్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, పట్టణ

# దేశ రాజకీయాలను ప్రభావితం చేసే విధంగా ఖమ్మం సభను జయప్రదం చేయండి

**ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్**

తుంగతుర్తి, జనవరి 14, ప్రభాతవార్త: దేశ రాజకీయాలలో ప్రభావితం చేసే విధంగా ఖమ్మంలో ఈ నెల 18న జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బహిరంగ సభకు నియోజకవర్గం నుండి 25 వేల మందికి పైగా కార్యకర్తలు తరలివెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పులు తెచ్చేందుకు కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ స్థాపించారని, సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరుస్తూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షులు రజాక్, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, నాయకులు గుడిపాటి సైదులు, తాటికొండ సీతయ్య, కటకం వెంకటేశ్వర్లు, గుండగాని రాములుగౌడ్, పులుసు యాదగిరితో పాటు వివిధ మండలాల జడ్పిటీసీలు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.



# భోగభాగ్యాల భోగి అష్టైశ్వర్యాల సంక్రాంతి

## పల్లెల్లో మొదలైన పండుగ సందడి
## నృత్యాలతో సందడి చేసిన రైతులు, యువత

**పెన్‌పహాడ్, జనవరి 14, ప్రభాతవార్త:**

రైతులకు, పల్లె వాసులకు ప్రీతి కరమైన సంక్రాంతి పండుగ సందర్భంగా పల్లెలలో నూతన శోభ సంతరించుకుంది. పట్నాల నుండి పల్లెలకు చేరుకున్న ప్రజలు ఆటా, పాటలతో సందడి చేస్తున్నారు. పిండి వంటలు, బోగీ మండటల చుట్టూ జాన పద పాటలకు నృత్యాలు చేస్తూ బోగీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పెన్‌పహాడ్ మండలం నాగుల పహాడ్ పంచాయితీ పరిధిలోని దుబ్బగూడెం గ్రామంలో రైతులు, యువత బోగీ పండుగ వైభవంగా జరుపుకున్నారు. పంటలను చీడ పీడల నుండి





రక్షించాలని ప్రార్థిస్తూ, సంప్రదాయ బద్దంగా పూజలు చేసి బోగీ మంటలు వేశారు. గ్రామంలో రైతులు, యువతీ, యువకులు ఒక చోట చేరి చేసిన నృత్యాలు ఆకట్టుకున్నారు. మహిళకు ప్రతికరమైన పండుగ సంక్రాంతి అందుకే రంగురంగుల ముగ్గులను వేసి చూపరుల మనస్సును ఆకట్టుకుంటారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆయా గ్రామంల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన మహిళలకు బహుమతులు అందజేస్తారు. మండల ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్పిటీసీ మామిడి అనిత అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్

**ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్**

తుంగతుర్తి, జనవరి 14, ప్రభాతవార్త: సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో తెలంగాణ రాష్ట్రం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆ గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ వార్డు మెంబర్లుతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు సాయిబాబా గుడిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామంలో డప్పు చప్పుల్లు, కోళాట నృత్యాలతో ఎమ్మెల్యే, ఎంపీని ఎడ్లబండిపై ఊరేగిస్తూ గ్రామంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గ్రామాల అభివృద్ధి జరగలేదని అన్నారు. తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, రైతుబంధు అద్యక్షులు ఎంఏ రజాక్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్‌పార్టీ మండల అద్యక్షులు తాటికొండ సీతయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములుగౌడ్,



గోపగాని రమేస్‌గౌడ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, కటకం వెంకటేశ్వర్లు, మహిళా సంఘం అద్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, తునికి సాయిలు, ఎంపీటీసీ గుండగాని వీర సోములు, ఉపసర్పంచ్ వాసబోయిన వెంకన్న, యాకయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం



**అర్వపల్లి, జనవరి 14, ప్రభాతవార్త:**

జాజిరెడ్డిగూడెం శ్రీ యోగానంద లక్ష్మీనరసిహాస్వామి దేవాయలంలో గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం మహిళలు మంగళహారతులతో దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం దేవాలయ పూజారులు గోదాదేవి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి రామరాజు, అమృత రావు, రామరాజు రమణ, సుతారపు సోమశేఖర్, ఎంపీటీసీ నర్సింగ నాగమ్మ, శ్రీనివాస్‌గౌడ్, దాసరి సోమయ్య, కీర్తి వెంకటేశ్వర్లు, కోటమర్తి మల్లయ్య, కుంబం మల్లయ్య, శిగ రవి, సుతారపు పిచ్చయ్య, పున్న హరి, మీలా బిక్షం, మీలా వెంకన్న, కొండకింది వెంకటరెడ్డి, పూజారులు రాంబాబు, అయ్యాగారు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

**పెన్‌పహాడ్, జనవరి 14, ప్రభాతవార్త:**



క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందించి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మహమ్మదాపురం సర్పంచ్ కొండేటి రజిని సుధాకర్ అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మొహమదాపురం గ్రామంలో నిర్వహిస్తున్న కీర్తి శేషులు గుండు వెంకన్న జ్ఞాపకార్థం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శనివారం తన భర్త టీఆర్ఎస్ నాయకులు కొండేటి సుధాకర్ చేతుల మీదుగా క్రీడలను ప్రారంభించి ఈ సందర్భంగా రజిని సుధాకర్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో టోర్నమెంట్ కొనసాగించాలని క్రీడలతో గెలుపు ఓటములను సమానంగా బావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి: డాక్టర్ ఆశ్రీత



**నూతనకల్, జనవరి 14, ప్రభాతవార్త:**

ఈ నెల 18 నుంచి జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైధ్యాధికారి డాక్టర్ కీసర ఆశ్రీత కోరారు. శనివారం మండల కేంద్రంలోని, గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో పరీక్షలు నిర్వహించి మందులతో పాటు అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తారమ్మ మాణిక్యమ్మ, జ్యోతి పుష్ప, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గతంతో పోలిస్తే... గిరాకీ అంతంతే..!

*చిట్యాల రూరల్, జనవరి 14 ప్రభాతవార్త*

పంట ఇంటికి వచ్చాక చేసుకునే పండుగ సంక్రాంతి. ఈసారి పండుగ ఉత్సాహంగా జరుపుకునే పరిస్థితి లేదు. పత్తి పంట చేతికొచ్చినా ధర లేకపోవడంతో చాలా మంది రైతులు విక్రయానికి ముందుకు రావడం లేదు. దీంతో ఈసారి రైతు కుటుంబాల వద్ద డబ్బు చేతిలో లేకపోవడంతో సంక్రాంతి సరుకులు కొనడానికి ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా నువ్వులు, వంట నూనెలు, ఇతర సరుకుల ధరలు పెరిగిపోయాయి. నువ్వులు కిలో రూ. 200 నుండి 210 వరకు ధర ఉండగా వంట నూనె కిలో రూ. 180 వరకు ఉంది. దీని ప్రభావం వ్యాపారాలపైనా పడింది. గతేడాదితో పోలిస్తే సరుకుల ధరలు 40 నుండి 60 శాతం వరకు పెరిగాయి. మూడు, నాలుగు కెజిల నువ్వులు కొనేవారు ప్రస్తుతం ఒకటి, రెండు కిలోలతో సరిపెట్టుకుంటున్నారని వ్యాపారులు విమర్శిస్తున్నారు. గతేడాది పండుగకు రూ. 2 లక్షల పైచిలుకు సరుకులు అమ్మగా ఈ సారి లక్ష రూపాయల గిరాకీ కూడా కాలేదని, రెండు క్వింటాల




నువ్వులు అమ్మిన చోట ఒక క్వింటా కూడా అమ్మలేదని మండల కేంద్రంలోని కిరాణ వ్యాపారి ఒక వివరించారు. నోములు, రంగులు, ఇతర సరుకుల గిరాకీ కూడా ఆశించిన మేరకు లేదని సంబంధిత వ్యాపారులు పేర్కొంటున్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి

*చిట్యాల రూరల్, జనవరి 14 ప్రభాతవార్త*

రోగాలు, ప్రమాదాల బారిన పడి చికిత్స చేయంచుకున్న వారికి సీఎం సహాయనిధి భరోసా ఇస్తుందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగా ఈదుల సరితకు లక్ష రూపాయలు, పాలకూరి సైదులుకు లక్ష, బొమ్మకంటి నర్సింహకు రూ. 44 వేలు విలువ గల చెక్కులను శనివారం గ్రామంలోని తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరిగౌడ్, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి రమేష్, ఉయ్యాల



నరేష్, దోటి భిక్షం, కంచర్ల జన్నారెడ్డి, నకిరేకంటి వెంకన్న, మర్రి అశోక్, మహేష్, ఈదుల ప్రవీణ్, అంతటి వెంకన్న, గంగాపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత బియ్యం పంపిణీ చేయాలి

*కనగల్, జనవరి 14 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసే ఐదు కెజిల ఉచిత బియ్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదలకు ఉచితంగా బియ్యాని న్న పంపిణీ చేయాలని బిజెపి జిల్లా చేనేత సెల్ కన్వీనర్ తిరందాసు కనకయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ధర్వేశిపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచిత బియ్యం పంపిణీలో టిఆర్ఎస్ ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆరు కెజిల బియ్యాన్ని పంపిణీ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు



నకిరేకంటి శంకర్, గోన ప్రవీణ్, బైరగోని అశోక్, పట్ల అరుణ్‌కుమార్, బొమ్మపాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం

*మునుగోడు, జనవరి 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో శనివారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయక స్వాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లమల్ల నర్సింహారెడ్డి నిర్మల దంపతులు హాజరై పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సురిగి నరసింహ, ఆలయ చైర్మన్ బోయ గాలయ్య, ఉపసర్పంచ్ ఆకుల అనిల్, వార్డు సభ్యులు మునుకుంట్ల భూపాల్, పంతంగి రవి, పరమేష్, రాజు, నాగచారి, శ్యామ్, శేఖర్, పులి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాలుని కళ్యాణం



*చిట్యాల రూరల్, జనవరి 14 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామిల కళ్యాణం శనివార ం అంగరంగ వైభవంగా కన్నులపండుగగా నిర్వహించారు. ఆలయ అర్చకులు భీష్మాచారి నేతృత్వంలో విశ్వక్సేన పూజ, స్వస్తిపుణ్యాహవాచకం, కంకణధారణతో ఈ మహోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఉత్సవ మూర్తులకు ఒడి బియ్యం పోసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, రాచమల్లు శ్యామ్‌సుందర్, పాలక మండలి సభ్యులు, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

*నూతనకల్, జనవరి 14, ప్రభాతవార్త:*



క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని స్నేహ బావాన్ని పెంపొందిస్తాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ఆరాధ్య పౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజులు అన్నారు శనివారం మండల పరిధిలోని శిల్పకుంట్లలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆద్వర్యంలో నిర్వహించిన గ్రామీణ క్రీడలను ప్రారంభించారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో అవన్నీ పెంపొందిస్తున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల నాయకులు అలిపురం సంజీవరెడ్డి, బొజ్జ శ్రీను, నాయకులు కుసు సైదులు, తొట్ల లింగయ్య, సోమయ్య, తిరుమల్లేష్, సందీప్, డివైఎఫ్ఐ నాయకులు బాణాల శివారెడ్డి, బాస్కర్‌రెడ్డి, తొట్ల హరీష్, ఆరోగ్య ఫౌండేషన్ సభ్యులు కృష్ణ, గొడిశాల లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న గేర నరసింహ

*మునుగోడు, జనవరి 14 ప్రభాతవార్త*



రంగారెడ్డి జిల్లా మన్నెగూడలోని బిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న టిఎస్ యుటిఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరుగుతున్న ఈ రాష్ట్ర మహాసభల్లో మొదటి రోజు ముఖ్య అతిధులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కేరళ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కె. శైలజ, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌లు పాల్గొన్నారన్నారు. తక్షణమే బదిలీలు, పదోన్నతుల షెడ్యూలును విడుదల చేసి దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేసి, కనీస పెన్షన్‌కు హామీ లేని నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా భోగి పర్వదిన వేడుకలు

*చిట్యాల రూరల్, జనవరి 14 ప్రభాతవార్త*

మండలంలో భోగి పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేకువజామున మహిళలు వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టారు. ప్రధాన వీధుల్లో భోగి మంటలు వేసుకున్నారు. చలి కూడా తీవ్రంగా ఉండడంతో తెల్లవారే వరకు భోగి మంటలు వేసి కాపుకున్నారు. ఆలయాలను సందర్శించి ధనుర్మాస వేడుకల్లో పాల్గొన్నారు. భోగభాగా ్యలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రారి ్ధంచారు. గోదాదేవి కళ్యాణంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఇళ్లల్లో పిల్లలకు భోగి పళ్లు పోశారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ హరిహర భజన మండలి ఆధ్వర్యంలో ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు గుజ్జరి యాదగిరి, కార్యదర్శి చల్లమల్ల అండాలు, దేవస్థాన పంతులు ఏలేశ్వరం అమరేష్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ప్రైవేట్ ట్రావెల్ బస్సులో షార్ట్ సర్క్యూట్‌తో పొగలు

**చిట్యాల రూరల్, జనవరి 14 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని వెలిమినేడు శివారులో జాతీయ రహదారిపై వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఇంజిన్‌లో శుక్రవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. ప్రయాణీకులు మెలకువగా ఉన్న వారు మంటలను చూసి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వేగంగా వెళ్తున్న బస్సులో గాలికి మంటలు పెరగడంతో డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కకు నిలిపి ప్రయాణీకులను కిందకు దింపి మంటలను ఆర్పారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. హైదరాబాద్ నుండి నెల్లూరు వెళ్తున్న బస్సులో 50 మంది ప్రయాణీకులు ఉన్నారు. ట్రావెల్స్ యాజమాన్యం వేరొక బస్సును ఆలస్యంగా పంపడంతో అర్ధరాత్రి 1 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు ప్రయాణీకులు రోడ్డుపైనే తీవ్రమైన చలిలో ఇబ్బంది పడ్డారు. పోలీసులకు సమాచారం అందించడంతో గ్రామ శివారులో బస్సు నిలిచిన ప్రాంతానికి తెల్లవారుజామున చేరుకుని డ్రైవర్‌ను విషయాన్ని తెలుసుకోగా మరొక బస్సు వస్తుందని తెలిపారు. అర్ధరాత్రి నుండి తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని యాజమాన్యం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఉదయం 8 గంటలకు వేరొక బస్సులో ప్రయాణీకులు నెల్లూరుకు పంపారు.



# కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి 31వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

**తుర్కపల్లి, (ప్రభాతవార్త) :**

తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి 31వ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామకార్యదర్శి దార్ల దుర్గయ్య అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాయపల్లి చౌరస్తాలోని ఆయన స్మారక స్థూపం వద్ద సీపీయం పార్టీ నాయకులు, కుటుంబసభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళాకారులు దార్ల దుర్గయ్య, జెరిపోతుల కరుణాకర్, డప్పు శంకర్‌లు, కామ్రేడ్ కుమారస్వామిపై పాడిన పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు ఎరుకల లింగమ్మ, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, సీపీయం మండల కార్యదర్శి పోతురాజు జహంగీర్, స్థానిక సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్‌శర్మ, ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్, ఉపసర్పంచ్ గొప్ప సిద్దారెడ్డి, సీపీయం మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, కొండాపూర్ వెంకటేశం, వార్డు సభ్యులు జెరిపోతుల చంద్రయ్య, దానబోయిన నర్సమ్మ, బొందయ్య, గుంటి కేతమ్మ, మాజీ సర్పంచ్ వీసం రాజయ్య, నాయకులు గుగులోత్ దూప్‌సింగ్‌నాయక్, జెరిపోతుల కరుణాకర్, దానబోయిన మల్లేష్, కరుణాకర్, రమేష్, దేవరుప్పుల ఐలయ్య, కిష్టయ్య, పాల నరేష్, వెంకటేష్, గొప్ప హనుమంత్‌రెడ్డి, దుర్గారెడ్డి, గుండ సత్తయ్య, భిక్షపతి, పల్లపు వెంకటయ్య, జిట్ట రవి, దొనకొండ రాజు, గుజ్జుక రామ్‌చంద్రం, గుజ్జరాజమల్లయ్య, కిష్టయ్య, బాల్‌రాజ్, శ్రావణ్, నవీన్, కృష్ణ, విజయ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# నేత్రనందపర్వంగా గోదాదేవీ కళ్యాణం

**వలిగొండ, (ప్రభాతవార్త) :**

ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో గోదాదేవీ కళ్యాణాన్ని అంగరంగవైభవంగా దేవస్థాన అర్చకులు, స్థానిక పురోహితులు నందిబట్ల లక్ష్మీనారాయణసిద్ధాంతి మంత్రోత్సవాలతో నిర్వహించిన కళ్యాణానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణంలో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగిరిలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో గోదాదేవీ కళ్యాణాన్ని ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ తంతు భక్తజనులకు నేత్రనందపర్వంగా ముంచెత్తింది. కళ్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఛైర్మన్ కుంభం విద్యాసాగర్‌రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, స్థానిక ఎంపీటీసీలు కుందారపు యశోద కొమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మ, రాజు, బత్తిని, లింగయ్య, సహదేవ్, సత్యనారాయణ, కంకల క్రిష్టయ్య, మల్లేశం, ఆయిటిపాముల రవీంద్ర, ఎంపీపీ నుంతి రమేష్‌రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, ఎంపీటీసీ సామరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

## -అనారోగ్యబాధితుడికి రూ.50వేల ఆర్థిక సహాయం

**వలిగొండ, (ప్రభాతవార్త) :**

మండలంలో వెల్వర్తి గ్రామానికి చెందిన మల్లం శ్రీను అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో తీవ్ర ఇబ్బంది పడుతున్నాడు. ఇదిలా ఉండగా మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు శ్రీను కంటి చూపు కూడా కోల్పోయి వైద్యఖర్చులకు సరిపడా డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శ్రీను నివాసానికి పరామర్శించాడు. వైద్యఖర్చుల నిమిత్తం రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీను పరిస్థితిని అర్థం చేసుకుని ఆర్థిక సహాయం చేసినందుకు కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతమై అనిల్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, బొళ్ళ శ్రీనివాస్, గరిసె రవి, బత్తిని లింగయ్య, సహదేవ్, పబ్బు సురేందర్, కంకల కిష్టయ్య, మైసొల్ల లక్ష్మీనర్సు, యాదగిరి, కొండూరు సాయి, ఎడవెల్లి మల్లేశం, భైరు సైదులు, గుండాల సాయి, పుసుకూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం




**చిట్యాల రూరల్, జనవరి 14 (ప్రభాతవార్త)**

మండలంలోని పెద్దకాపర్తి శివారులో జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు, వాహనచోదకులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల పురపాలికలోని ముత్యాలమ్మగూడెంకు చెందిన ఏరుకొండ మహేష్(30) చిట్యాలలోని ఓ హోటల్‌లో పనిచేస్తున్న మహేష్ పెద్దకాపర్తి శివారులోని మరో హోటల్‌కు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న బీహెచ్ఈఎల్ డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు వేగంగా ఢీకొట్టడంతో మహేష్ తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి ఇంకా వివాహం కాలేదు. దీనిపై తమకు ఇంకా ఎలాంటి ఫిర్యాధు అందలేదని ఎస్ఐ ఎన్. ధర్మా తెలిపారు.

# ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం

**వలిగొండ, (ప్రభాతవార్త) :**



వలిగొండ పట్టణంలోని శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎఫ్ఎస్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో బహుమతి పొందిన విజేతలకు కామాక్షి జ్యూయలర్స్ యజమాని ఆయిటిపాముల రవీంద్ర విజేతలకు నగదును వ్యవస్థాపక అధ్యక్షుడు పబ్బు ఉపేందర్‌బోస్ చేతులమీదుగా అందజేశారు. మొదటి బహుమతి పెద్దబోయిన శిరీషకు రూ.5,016, రెండవ బహుమతి పెద్దగోని పరమేశ్వరికి రూ.3,016, మూడవ బహుమతి పిట్టల కావ్య రూ.2,016లు అందజేయగా ప్రోత్సాహక బహుమతులు గురంగు శివానికి రూ.1,016లు, మరో 9 మందికి కన్సలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీపీ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**వలిగొండ, (ప్రభాతవార్త) :**

మండలంలోని వేములకొండ గ్రామశివారులోని మూసి నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా





ఇసుకను తరలిస్తున్న సమాచారం మేరకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టీఎస్30టీఏ4367 అను నెంబర్ గల ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించి డ్రైవర్, ఓనర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పెండ్యాల ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎవరైనా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుకను తరలించాలి తప్ప అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలకు పాటించాలని అతిక్రమిస్తే శిక్షర్హులు అని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో కురుమ యువ చైతన్య సమితి ఆద్వర్యంలో సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారంముగ్గుల పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి చుక్క పూజ, ద్వితీయ బహుమతి కచ్చు హేమలత, తృతీయ బహుమతి కడారి పూజ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎడవెల్లి నరేందర్ రెడ్డి, మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పొచంపల్లి నరేష్, కెవైసిఎస్ అద్యక్షులు ముత్త నరేష్, ఉపాధ్యాక్షులు గుంటి రాజుపాల్గోన్నారు.

## ధర్మారంలో వాలీబాల్ పోటీలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన అన్నబోయిన సురేష్,అభిషేక్‌ల ఆధ్వర్యంలో ప్రెండ్లీ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 10 జట్లు పాల్గొన, గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో మహిపాల్,అరుణ్,తరుణ్, సన్నీ, రమేష్,ప్రశాంత్, సతీష్, నగేష్‌లు పాల్గొన్నారు.

## కొండగట్టులో వైభవంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం

మల్యాల ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో



శనివారం శ్రీగోదా రంగనాయకుల వారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఈవో వెంకటేష్, ట్రస్ట్ చైర్మన్ మారుతిల ఆధ్వర్యంలో గోదా రంగనాయకుల వారి ఉత్సవ మూర్తులను, పట్టు వస్త్రాలు, తలంబ్రాలతో అర్చకులు ఊరేగింపుతో ఆలయంలో కనుల పండుగగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక ప్రతిష్టించిన అనంతరం, వేద పండితులు, ఆలయ ఆర్చకుల మంత్రోచ్చరణల మధ్య గోదా రంగనాయకుల వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు, అనంతరం భక్తులకు గోదా రంగనాథుల వారి దర్శనం కల్పించారు, అంతే కాకుండా ఆలయంలో శ్రీ ఆంజనేయస్వామి వారికి శ్రీవేంకటేశ్వరస్వామి వారికి బ్రతకాలంకరణతో ప్రతేక పూజలు నిర్వహించారు, వారు గ్రామానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్, కొండగట్టు ఆలయ ట్రస్ట్ చైర్మన్ మారుతి, ఆలయ ఇన్‌స్పెక్టర్ జెమిని శ్రీనివాస్, సూపరింటెండెంట్ సునీల్ సంపత్‌లతో పాటు అర్చకులు పాల్గొన్నారు.

## జోడో యాత్రకు సంఘీభావంగా కాంగ్రెస్ నాయకుడి రక్తదానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ఐక్యత , సమైక్యత కోసం మొదలు



పెట్టి కాశ్మీర్ వరకు తలపెట్టిన చారిత్రాత్మక పాయాత్ర అయిన భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా మల్లాపూర్ మండలం లోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ నసీర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావుల సమక్షంలో పట్టణంలోని రాధా ్య బ్లడ్ బ్యాంక్‌లో శనివారం రక్తదానం చేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, డా.రజనీకాంత్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు శాలువతో రక్తదానం చేసిన నసీర్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెరుమండ్ల సత్యనారాయణ, దుర్గం శేఖర్, బెజ్జారపు శ్రీనివాస్, మహేంధర్‌రెడ్డి, ఇల్లెందుల రాజు, నయిం, రాంప్రసాద్, సరికెళ్ళ నరేష్, జెట్టి లక్ష్మన్, పన్నాల అంజిరెడ్డి, పాషా, ఉదయ్, శ్రీనివాస్‌రెడి గంగాధర్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దు చేయాలి

### - బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని వ్యతిరేకిస్తూ ప్రతులను దహనం చేసిన జడ్పిటిసి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణికి సంబంధించిన బొగ్గు బ్లాక్ వేలాన్ని వెంటనే రద్దు చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని వ్యతిరేకిస్తూ ప్రతులను వినూత్నంగా దహనం చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం ఏర్పాటు చేసి బోగి మంటల్లో బొగ్గు బ్లాక్‌ల వేలానికి సంబంధించిన ప్రతులను వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ తెలంగాణలో బొగ్గు బ్లాక్ ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికే బొగ్గు బ్లాక్‌లు కేటాయించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కల్యాణ్ ఖని, కోయగూడెం, సత్తుపల్లి, శ్రావణపల్లి బ్లాకులను వేలం వేయడాన్ని యావత్తు తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ఈబొగ్గు బ్లాకులు 100 ఏళ్ల నాటి నుంచి ప్రభుత్వ రంగ బొగ్గు గనుల సంస్థ ఎన్‌సిసిఎల్‌కు చెందిన ప్రస్తుత బొగ్గు గనులతో కలిసి ఉన్నాయని అన్నారు. సింగరేణి రాష్ట్రానికి 51శాతం వాటా ఉన్నప్పటికీ, విధానపరమైన న ఇర్ణయాలను మాత్రం కేంద్రమే తీసుకుంటుందని అన్నారు. కొత్త బ్లాకులను రాష్ట్ర ప్రభుత్వానికే కేటాయించాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హర్ష, నరేందర్, నవీన్, నగేష్, వెంకటేష్, అనిల్, శ్రీధర్, భరత్, కార్తీక్, రమేష్, రాహుల్, విజయ, కల్పన, నందిని, సుభద్ర, వెంకట్రావ్, ప్రశాంత్, శ్రీకాంత్, అశోక్, రమేష్ తదితరులున్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని క్రీడాకారుల సూర్తికి దోహదం చేస్తాయి

### ఆధార్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు కంసాని శ్రీనివాస్

ప్రభాతవార్త,గంగాధర..



క్రీడలు క్రీడాకారుల స్పూర్తికి దోహదం చేస్తాయని ఆధార్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు కంసాని శ్రీనివాస్ అన్నారు. గంగాధర మండలం గట్టుభూత్కూర్‌గ్రామంలో ఆధార్ స్వచ్ఛంధ సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా క్రికెట్ ఆట ముగింపు కార్యక్రమంలో శనివారం హాజరై మాట్లాడారు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా తీసుకొని డిశంబర్ 17న ప్రారంభం అయిన ఈ క్రీడలలో అన్ని మండలాలలోని గ్రామాలలో 64 జట్లు గా 25 రోజుల పాటు ఆడారు.చివరగా గంగాదర మండలం బూర్గుపల్లి గ్రామానికి చెందిన క్రికెట్ జట్టు క్రీడాకారులు విన్నర్ స్థానంలో నిలిచి షీల్డు మొమెంటోలతో పాటు 40వేల నగదు గెలుపొందగా,రన్నర్ స్థానంలో చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన క్రికెట్ జట్టు నిలిచి షీల్డుతో పాటు 20వేల నగదు గెలుపొందింది. ఈకార్యక్రమంలో మండలపరిషత్ ఉపాధ్యాక్షులు కంకణాల రాజగోపాల్‌రెడ్డి,స్థానిక సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి,టిడిపి మండలాధ్యక్షులు మర్కాపురం రాజేశం,క్రీడాకారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో లోకల్ రైడర్ ్స యూత్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు శనివారం జరిగాయి. కాగా ఈ పోటీల్లో 14టీంలు వాలీబాల్ క్రీడల్లో పాల్గొనగా విజేతకు నిలిచిన టీంకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ క్రీడలు మానసకి ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి ఉపకరిస్తాయని తద్వారా ఆరోగ్యంగా ఉంటారాన్నారు. క్రీడల ద్వారా స్నేహపూర్వక సంబంధాలు పెంపొందుతాయని నేటి యువత ఫోన్‌లో కాలక్షేపం చేయకుండా క్రీడా ప్రాంగణాల వైపు మనసు మళ్ళించి వివిధ రకాల ఆటలు ఆడుతూ శారీరక సౌష్టవాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దికొండ శ్రీధర్ గౌడ్ వాలీబాల్ నెట్‌ను క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయికుమార్; ఉపసర్పంచ్ నవీన్, ఎంపిటిసి మైసలక్ష్మి, ఫ్యాక్స్ చైర్మెన్ మోహన్‌రెడ్డి, రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### - టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి యాజమాన్యం ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం షిఫ్ట్‌లో ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్ కార్మికులను ఆయన కలిసి వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మ్యాన్ పవర్ కొరత ఉందని, ఇపిజిహెచ్ ప్రమోషన్స్ కల్పించాలని, కార్మికులకు ఇచ్చే ప్లేడేలను పెంపు చేయాలని ఈ సందర్భంగా వర్క్‌షాప్ హెచ్‌ఓడిని కలిసి ఆయన చర్చించారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను కార్మికులకు పంపిణీ చేశారు. ఫిట్ కార్యదర్శి ఆవునూరి రాజేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కర్క శ్రీనివాస్, జగన్ బాబు, బర్ల రవీందర్, కుర వెంకటేశ్వర్, ఎస్.నాగేశ్వర్ తదితరులున్నారు.

## ఎస్టి యూనియన్ నియోజకవర్గ ఇంచార్జిగా రమేష్ నాయక్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గ ఎస్టి యూనియన్ ఇంచార్జిగా మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన జరుపుల రమేష్ నాయక్‌ను నియమించినట్లు ఎస్టి యూనియన్ రా ష్ట్ర అధ్యక్షుడు నునావత్ దేవదాస్ నాయక్ శనివారం నియమక పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన రమేష్ నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యం పని చేస్తానని, తెలంగాణ గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడం కొరకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఊరేగింపుగా అయ్యప్ప ఆలయానికి స్వామి వారి అభరణాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని అయ్యప్ప దేవాలయానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురు స్వామి గృహం నుండి అయ్యప్ప స్వామి అభరణాలతో శనివారం ఉరేగింపుగా బయల్దేరి వెళ్ళారు. కాగా ప్రతి సంవత్సరం ఎమ్మెల్యే తన స్వగృహం నుంచి అయ్యప్పకు అభరణాలను తీసుకెళ్ళడం అనవాయితీగా వస్తుందని అదే విధంగా ఈ సంవత్సరం కూడా స్వామి వారి ఆలయానికి ఎమ్మెల్యే స్వగృహం నుంచి అభరణాలను తీసుకెళ్ళారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష పరులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు రామాలయంలో శ్రీ గోదా దేవి-రంగనాయకులు స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ఆలయ కమిటీ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఎమ్మెల్యే వెంట దావ సురేష్,కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్‌రావు,ఆలయ చైర్మన్ బ్రహ్మండబెరి నరేష్,నాయకులు రాము,బిఆర్ఎస్ నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మండలంలోని సుల్తానాపూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ గోదా రంగ నాథ స్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించారు. సుల్తానాపూర్ సర్పంచ్ హర్షణపల్లి వెంకటేశ్వర్ రావు సతీసమేతంగా శ్రీ గోదా రంగ నాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాలక వర్గం అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఈనెల 16న ఏసుక్రీస్తు వాగ్దాన పండుగ

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని జిఆర్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 16న ఏసుక్రీస్తు వాగ్దాన పండుగను నిర్వహిస్తున్నట్లు హోలిషాలోమ్ చర్చ్ వ్యవస్థాపక దైవజనులు బిషప్ డా. గుండేటిశాంతికుమార్ ఆగ్నెస్ వయోలా తెలిపారు. అంతర్జాతీయ క్రైస్తవ బోదకుడు ఆర్చ్ బిషప్ డా. థామోస్ రాష్ట్ర సాంఘిక శాఖ సంక్షేమ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్, చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అథితులుగా హాజరౌతారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా క్రైస్తవ విశ్వసులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అలరించిన ముందస్తు సంక్రాంతి ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు

### ఎస్సై దాస సుధాకర్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు క్రికెట్ మ్యాచ్ పోటీలను ఎస్సై దాస సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం రోజున పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ఉన్న మైదానంలో నిర్వహించారు. ఇందులో పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి జట్లుగా ఏర్పడి క్రికెట్ మ్యాచ్‌ను ఆడారు. ఫ్రెండ్లీ జట్లుగా ఏర్పడి స్నేహపూర్వకంగా రోజంతా క్రికెట్ ఆడారు. ఈ క్రికెట్ పోటీలలో మానకొండూర్ ఎస్సై తిరుపతి, తిమ్మాపూర్, చిగురుమామిడి మండలాల పాత్రికేయులు, డిప్యుటీ తహశీల్దార్ రవికుమార్, సర్పంచ్‌లు సన్నీల్ల వెంకటేష్, బోయిని శ్రీనివాస్, టీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు పెద్దపల్లి అరుణ్ కుమార్, ఒంటెల కిషన్‌రెడ్డి, పెనుకుల తిరుపతి, కల్వల రాజేశ్వర్‌రెడ్డి, బెజ్జంకి రాంబాబు, గునుకుల మధు సూదన్‌రెడ్డి, చెప్యాల శ్రీనివాస్, బొట్ల రవి, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, పాషా, ఒదయ్య, పోషన్‌బాబు, సమ్మయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపిన మల్లికార్జున్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిపిగా నియామకానికి సహకరించినందుకు గాను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పిపి జంగిలి మల్లికార్జున్.ఈ సందర్భంగా మల్లికార్జున్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్.జగిత్యాల పట్టణ మున్నూరుకాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లాలపల్లెలో శ్రీ మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఎలిగేడు, ప్రభాత వార్త:



ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలో శ్రీ మల్లి ఖార్జున స్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా శనివారం ఒగ్గు కళా కారుల మంత్రోచ్ఛరణల మధ్య దిష్టికుంబ కార్యక్రమం నిర్వ హించారు. సోమ వారం లగ్న పట్నం, బుధవారం నాగవెల్లి పట్నం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని దేవస్థానం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తిరుపతి రెడ్డి, కిషన్ రెడ్డిలతో పాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు సన్నాహక సమావేశం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 నుంచి మొదటి విడతలో ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు చేయడంలో భాగంగా శనివారం ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు,ఆర్పిలతో సన్నాహక సమావేశాన్ని స్థానిక కౌన్సిలర్ తోట మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారం రోజులపాటు వార్డులో నిర్వహించే ఈ కంటి వెలుగు కార్యక్రమంలో వార్డు ప్రజలందరూ పాల్గొని తమ కంటి సమస్యలకు పరిష్కారం పొందే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు మమత,మేరి,అంగన్వాడీ టీచర్ నీరజ,ఆర్‌పి లావణ్య,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదారంగనాథ స్వామి కళ్యాణం

ఎలిగేడు, ప్రభాత వార్త:



ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో తిలకించారు. సుల్తాన్‌పూర్ సర్పంచ్ హర్షణపల్లి వెంకటేశ్వర రావు సతీసమేతంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేశారు.

## చాంద్‌పాషాను సన్మానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా డా. షేక్ చాంద్ పాషాను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇందిరా భవన్‌లో శనివారం ఘనంగా సన్మానించారు .చైర్మన్ డా.వినోద్ కుమార్ చేత నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి పాషాను అభినందించారు.గల్ఫ్‌లో,విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ ఐలను, అక్కడ వాళ్లు పడే బాధలను గమనించి,మెరుగైన సేవలను అందించాలని వారు సూచించారు.ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎన్ఆర్ఐ హెల్ప్ లైన్ సెంటర్ ప్రతి జిల్లాకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓపెన్ చేసి జిల్లా వ్యాప్తంగా,మండల స్థాయిలో కమిటీలు వేసి,ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని డా.షేక్ చాంద్‌పాషా సూచించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి,మాజీ చైర్మన్ గిరి నాగభూషణం,మున్సిపల్ కౌన్సిలర్ గంగారాం,బండ శంకర్,డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మధు,టౌన్ ప్రెసిడెంట్ నేహాల్,ఎక్స్ కౌన్సిలర్ మునీర్‌ఉద్దీన్ మన్సూర్,కౌన్సిలర్ అజహార్ ఉద్దీన్,వీరందరు చంద్‌పాషాను శాలువాలు కప్పి అభినందించారు.

## ఘనంగా గోదారంగనాథుల కళ్యాణం

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన వేణుగోపాలస్వామి దేవాలయంలో శని వారం గోదా రంగ నాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వ హించారు. కన్యాదాతలుగా రామాచారి సంధ్యారాణి దంపతులు వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, సూపరిండెంట్ శ్రీరాములు, గోలి శ్రీనివాస్, నరేందర్, ఆలయ అర్చకులు విజయనరసింహ చారి, హర్షవర్ధన్, ఆలయ ఇంచార్జి, కౌన్సిలర్ జడల లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

# కమనీయం... గోదా రంగనాయకుల కళ్యాణం



*చిట్యాల రూరల్, జనవరి 14 ప్రభాతవార్త*

మండలంలోని నేరడ గ్రామంలో శ్రీ ఆండాల్ అల్వార్ల సహిత శ్రీ సీతారామంజనేయస్వామి ఆలయంలో 42వ మార్గలి ధనుర్మాస మహోత్సవం ముగింపు సందర్భంగా భోగి పండుగను పురస్కరించుకుని శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా శనివారం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి సర్పంచ్ దుబ్బాక శోభ వెంకటరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే భక్తులు మంగళహారతులతో అత్యంత భక్తిశ్రద్ధలతో తిరుప్పావై ద్రావిడ ప్రబంధాన్ని సామూహికంగా పారాయణం చేశారు. స్వామి వారిని హనుమంత వాహనంపై శ్రీ గోదాదేవి అమ్మవారిని పల్లకి సేవలో ఊరేగింపుగా మేళతాలాలతో పల్లకి సేవలో ఊరేగింపుగా ఎదుర్కోలు నిర్వహించారు. దుబ్బాక శ్రీధర్‌రెడ్డి జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. పెరుమాళ్లను ఆలయంను కళ్యాణ మండలం అలంకరణ కైంకర్యాలను హైద్రాబాద్‌కు చెందిన రాపూర్ నవీన్‌కుమార్ గాయత్రి దంపతులు, మునుగోడుకు చెందిన మిర్యాల ప్రభాకర్ దేవిక దంపతులు, నేరడకు చెందిన గుర్రం భిక్షం సుగుణమ్మ దంపతులు రూ. 25 వేలు దేవాలయ శాశ్వత నిధికి విరాళంగా అందజేశారు. అదే విధంగా సాయంత్రం స్వామి వారి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ పావని జనార్ధన్, అధ్యక్షులు ముశం రామస్వామి, రాపోలు యాదగిరి, పిల్లలమర్రి లక్ష్మయ్య, గుర్రం భిక్షం, శ్రీనివాస్, ఆనందం కృష్ణయ్య, మిర్యాల వేణు, చెరుపల్లి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గాలిపటం... జాగ్రత్తలు పాటిస్తేనే ఆనందమయం

*చిట్యాల రూరల్, జనవరి 14 ప్రభాతవార్త*

సంక్రాంతి పండగంటే ఇళ్ల ముందు వేసే రంగవల్లుల, పిండి వంటలు ఘుమఘుమలే కాదు ఆకాశాన్నంటే పతంగుల వేడుక కూడా. ఈ పండుగ అంటే చిన్నా పెద్ద అందరికీ ఇష్టమే. పతంగులతో చిన్నారులు చేసే సందడి అంతా ఇంతా కాదు. పతంగి ఆకాశంలో ఎగురుతుంటే కేరింతలు కొడుతుంటారు. వెంటాడి తెంచేందుకు పోటీపడుతుంటారు. ఇక తెగిన పతంగిని చేజిక్కించుకునేందుకు పరుగులు తీసేవారు సైతం ఉంటారు. ఒకప్పుడు చిన్నా పెద్ద తేడా లేకుండా ఎగురవేసే వివిధ రంగుల పతంగులు ఆకాశంలో హరివిల్లులా కనిపిస్తుంది. ఈ వేడుక మారుతున్న కాలానికి అనుగుణంగా వన్నె తగ్గింది. గతంలో వీధి వీధిలో గాలి పటాలను విక్రయించే దుకాణాలు కనిపించేవి. ప్రస్తుతం డిమాండ్ దృష్ట్యా కొన్ని ప్రాంతాలకే పరిమితమవడంతో ఎక్కడో ఒకటి, రెండు మాత్రమే ఎగురుతూ కనిపిస్తున్నాయి. ఈ సమయంలో పిల్లలు పలు జాగ్రత్తలు పాటిస్తూ పండుగ ఆనందమయం అవుతుంది. మార్కెట్‌లో రకరకాల రూపాల్లో పతంగులు...

కాగితం, ప్లాస్టిక్ పేపర్లతో చతురస్రాకారంగా చేసే గాలిపటాలతో పక్షులు, తుమ్మెద, స్పై డర్మన్ వంటి వివిధ ఆకారాల్లో ఉన్న పతంగులు దుకాణాల్లో దర్శనమిస్తున్నాయి. ఇవి పిల్లల్లో ఆసక్తిని రేపుతున్నాయి. ఆకారం, పరిమాణాన్ని బట్టి ఒక్కొక్కటి రూ. 5 ను ండి రూ. 1000 వరకు అందుబాటులో ఉన్నాయి. పతంగులు ఎగురవేసేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలు: 1) రోడ్లపై, ట్రాఫిక్ ప్రాంతాల్లో పతంగులు ఎగురవేయకపోవడమే మంచిది. ఆటల ప్రాంగణం ఎంచుకుంటే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చు. 2) ఇంటి స్లాబులపై చిన్నారులు ఎగురవేస్తున్న సమయంలో పెద్దలు ఓ కంట కనిపెట్టాలి. గోడ అంచులు, రేలింగ్ గోడలు ఎక్కకుండా చూడాలి. 3) విద్యుత్ తీగలకు పతంగులు తగలకుండా చూసుకోవాలి. ఒకవేళ తగిలినా తీసేందుకు ప్రయత్నించకూడదు. చెట్ల కొమ్మలకు తగిలి ఉంటే తీసేందుకు సాహసం ఎట్టి పరిస్థితుల్లో చేయొద్దు. అదుపు తప్పితే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. జాగ్రత్త వహించాలి. 4) గాలి పటాలు ఎగురవేసేందుకు సంప్రదాయ దారాన్ని వినియోగించడం ఉత్తమం .

పక్షులకు హాని...పండుగ సందర్భంగా పతంగులతో పాటు పక్షులనూ స్వేచ్ఛగా ఎగరనివ్వాల్సి న అవసరముంది. కేంద్ర చట్టం ప్రకారం ప్రమాదకరమైన చైనా మాంజ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించింది. గ్లాస్ కోటింగ్‌తో కూడిన నైలాన్, సింథటిక్ దారాన్ని గాలిపటాన్ని ఎగురవేసేందుకు వాడడంతో వాటిలో చిక్కుకుని పక్షులతో పాటు మనుషులకు గాయాలవుతున్నాయి. మెటాలిక్ మాంజాలు వాడడం వల్ల అవి విద్యుత్ తీగలపై పడితే షాక్ తగిలే ప్రమాదముంది. అటవీశాఖ అధికారులు దుకాణాలను తనిఖీ చేసి దీన్ని ఎవరైనా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తారరు. ఈ మాంజాను వాడితే పక్షుల ప్రాణాలకు ముప్పు తప్పదు. అందుకే దీనిపై దృష్టిసారించి ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదు. ఒకవేళ వాడితే శిక్షకు అర్హులవుతారని గుర్తుంచుకోవాలి.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మట్టంపల్లి జనవరి 14 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికా రి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సి ంహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం

*భూదాన్ పోచంపల్లి,ప్రభాతవార్త:*




భూదాన్ పోచంపల్లి కనుముకుల గ్రామంలోని పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆయలంలో దేవాలయ నిర్మాణ కర్త, చైర్మన్, జడ్పీటిసి కోట పుష్పలతా, మల్లారెడ్డి ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాధ స్వామి కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా అంగరంగ వైభోగంగా జరిగింది. గోదాదేవాలయాలయ ప్రాంగణానికి అనుకోని ఉన్న కొంత భూమిని పూలవనం కోసం దానమిచ్చిన గ్రామ సర్పంచ్ కోట అంజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి దర్శించుకునేలా దేవాలయాన్ని కల్పిస్తామని అన్నారు. అనంతరం . కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు బారులు తీరి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. వైస్ ఎంపిపి పాక వెంకటేష్, దేవాలయ చైర్మన్ కోట మల్లారెడ్డి, కోట అభిలాష, బాంధవ్య, సర్పంచ్ కోట అంజిరెడ్డి, ప్రధానార్చకులు చిలకమర్రి వంశీక్రిమాచార్యులు, ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

*కోదాడ రూరల్, జనవరి 14 ప్రభాతవార్త*



సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం స ంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని 20వ వార్డు అంబేద్కర్ కాలనీ, 34వ వార్డు హరిజనవాడలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కోదాడ పట్టణానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత తనదేనన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలు, దళితులు, హరిజనుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిసు ్తందన్నారు. కోదాడలో ప్రభుత్వ ఆసుపత్రి, డిగ్రీ కళాశాలలకు అదనపు భవనాలు, పేదలకు పక్కా ఇళ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, తాగు నీరు, విద్యుత్ ఎటువంటి అభివృద్ధి జరిగినా అది తన హయాంలోనే జరిగిందని తెలిపారు. నేడు మాత్రం కోదాడలో గజమాలలు, పూలదండలు తప్ప ఎక్కడా అభివృద్ధి జరగడం లేదన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు పార సీతయ్య, పట్టణ అధ్యక్షుడు వంగవీటటి రామారావు, కందుల కోటేశ్వరరావు, వంటిపులి వెంకటేష్, కాంపాటి శ్రీను, గ ంధం యాదగిరి, తోట శ్రీను, కోటిరెడ్డి, ఏపూరి రాజు, కాంపాటి పుల్లయ్య, పిడతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్

*ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్*



తుంగతుర్తి, జనవరి 14, ప్రభాతవార్త: సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో తెలంగాణ రాష్ట్రం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆ గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ వార్డు మెంబర్లుతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు సాయిబాబా గుడిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామంలో డప్పు చప్పుల్లు, కోళాట నృత్యాలతో ఎమ్మెల్యే, ఎంపీని ఎడ్లబండిపై ఊరేగిస్తూ గ్రామంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గ్రామాల అభివృద్ధి జరగలేదని అన్నారు. తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, రైతుబంధు అద్యక్షులు ఎంఏ రజాక్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్‌పార్టీ మండల అద్యక్షులు తాటికొండ సీతయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని రమేస్‌గౌడ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, కటకం వెంకటేశ్వర్లు, మహిళా సంఘం అద్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, తునికి సాయిలు, ఎంపీటీసీ గుండగాని వీర సోములు, ఉపసర్పంచ్ వాసబోయిన వెంకన్న, యాకయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.